# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 5  సంచిక -06  కృష్ణా/విజయవాడ  జూన్ - 2024  పేజీలు - 36  రూ.20.00




## అమరజీవి దాచూరి రామిరెడ్డి

### 8వ వర్ధంతి సభ మే 02, 2024 - బాపట్ల

# నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు


# రాష్ట్ర , జిల్లా ప్రాతినిధ్యాలు



మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై పాఠశాల విద్య ఎడిషనల్ డైరక్టర్‌కు ప్రాతినిధ్యం



ఉపాధ్యాయ సమస్యలపై పాఠశాల విద్యాశాఖ కమీషనర్‌కు ప్రాతినిధ్యం - స్వర్ణోత్సవ జ్ఞాపిక బహూకరణ




తిరుపతి




శ్రీకాకుళం



అనకాపల్లి



ప్రకాశం



చిత్తూరు




కడప



నంద్యాల



తూర్పుగోదావరి

ఐక్యఉపాధ్యాయ
విద్యా విషయక మాసపత్రిక

సంపాదక వర్గం

ఎన్.కుమార్ రాజా
ప్రధాన సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
ఐ.ప్రసాదరావు
ఎం.జోగిరాజు
ఎం.లలితశ్రీ

ఈ సంచికలో...

పదవికాసం - 04
ప్రాణంపైకి తెచ్చిన ఇష్టం (చిన్నకథ) - 05
పుస్తకాల హోటల్ - 06
కా॥ దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి సభ - 07
ప్రాతినిధ్యాలు - 08
విరామం ఎరుగని కలం యోధుడు .... - 09
గిజుభాయి పగటికల (పుస్తక సమీక్ష) - 14
హాలిడే అసైన్‌మెంట్ - 15
డబ్బుకు స్వేచ్ఛ ... మనిషికి సంకెళ్ళు - 17
ప్రశ్నోత్తరాలు - 18
సమానత్వపు ముసుగులో - 19
Homogenization of Education...- 21
సంపన్నుల సంపదే... దేశాభివృద్ధా? - 23
ఉద్యమ వార్తలు - 24
ప్రభుత్వ ఉత్తర్వులు - 33

5 సం॥ చందా : ` 850-00
2 సం॥ చందా : ` 375-00
సం॥ చందా : ` 200-00

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

ఐక్యఉపాధ్యాయ
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com

# సమగ్ర విద్యా ప్రణాళిక కొరకు పోరాడుదాం

నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు. ఉపాధ్యాయులకు సార్వత్రిక ఎన్నికల శిక్షణా తరగతులు, సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, ఆన్‌లైన్ వర్క్‌షాపులు, దీక్ష కోర్సులు, 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల డ్యూటీలతో ఈ వేసవి సెలవులు ముగియనున్నాయి. జూన్ 12న నూతన విద్యా సంవత్సరం యధావిధిగా ప్రారంభం కానున్నది.

పాఠశాలలు ప్రారంభించే నాటికి నూతన ప్రభుత్వం కొలువుతీరనున్నది. గత సంవత్సరం అనుభవాలను గమనంలోకి తీసుకుని సమగ్ర విద్యా ప్రణాళికతో కొత్త ప్రభుత్వం సిద్ధం కావాలి. పాఠశాలలు తెరిచే నాటికి అన్ని సబ్జక్టుల పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు చేరాలి. వార్షిక ప్రణాళిక ప్రతి ఉపాధ్యాయునికి అందించాలి. నూతన పాఠ్య పుస్తకాలకు అనుగుణంగా ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ అందించాలి.

గత సంవత్సరం ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలల్లో విలీనం వలన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ప్రాథమిక పాఠశాలలు కొన్ని మూత బడ్డాయి. కొన్ని ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. ఈ పరిస్థితులను చక్క దిద్దాలి. గ్రామాల్లో మళ్ళీ ప్రాథమిక పాఠశాలలు 1-5 తరగతులలో అన్ని వసతులతో, తగినంతమంది ఉపాధ్యాయులతో నిర్వహించేలా పున:సమీక్షించాలి. బడిఈడు గల పిల్లలు, వారి తల్లిదండ్రులు బోధన మాధ్యమాన్ని ఎంపిక చేసుకొనే అవకాశం ఉండేలా తెలుగు మీడియం, ఆంగ్ల మీడియాలలో తరగతులు నిర్వహించాలి.

విద్యారంగ సంస్కరణలను దశలవారిగా గాక అన్ని మేనేజ్‌మెంట్స్‌లో ఒకేసారి అమలు జరపాలి. సంస్కరణల అమలు జరిపే ముందు ఉపాధ్యాయ సంఘాలలో, విద్యావేత్తలతో చర్చించి వారి అభిప్రాయాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలి. గత విద్యా సంవత్సరం ఉన్నత పాఠశాలలో ఇంటర్ తరగతులను ప్రారంభించిన పాఠశాలల్లోను, అలాగే ఈ విద్యా సంవత్సరం నుండి కొత్తగా ఇంటర్ తరగతులు ప్రారంభించనున్న 210 ఉన్నత పాఠశాలల్లోను, ఇంటర్మీడియట్ తరగతులు బోధించేందుకు ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన నియమించవలసి ఉంది.

అందరికి విద్యలో పథకంలో భాగంగా ఏర్పాటు చేయబడిన మధ్యాహ్న భోజన పథకానికి శాశ్వత ఏర్పాటు జరగాలి. పాఠశాలల్లో నాడు-నేడు నిర్వహణ బాధ్యతల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి. ఈ రెండు పథకాలను ప్రత్యేక ఏజెన్సీల ద్వారా ప్రభుత్వమే తన బాధ్యతగా నిర్వహించాలి. గత సంవత్సరం పాఠశాల విద్యాశాఖ యాప్‌ల షేరుతో వివిధ రకాల పనులను ఉపా ధ్యాయులకు అప్పచెప్పింది. పాఠశాల వేళల్లో యాప్‌ల ద్వారా వృత్యంతర శిక్షణలు, వెబెక్స్ శిక్షణలు ఇచ్చింది. ఇటువంటి బోధనేతర పనుల వలన బోధనా సమయం వృదా అయింది. ఉపాధ్యాయులు అధిక ఒత్తిడికి గురి అయ్యారు. ఉపాధ్యాయులకు యాప్‌ల భారం నుండి విముక్తి కలిగించి బోధేతర పనులు లేకుండా చేయాలి.

ప్రస్తుత మండల విద్యాశాఖాధికారుల వ్యవస్థను పటిష్టపరిచి ఎం.ఇ.ఓ-1, ఎం.ఇ.ఓ.-2లకు తగిన జాబ్ చార్టులు రూపొందించి పాఠశాలల పర్యవేక్షణకు, ఉపాధ్యాయుల భయభ్రాంతులకు గురి చేయకుండా మార్గనిర్దేశనం చేసే వాతావరణం కల్పించాలి.

ఉపాధ్యాయులు కూడా తమ వృత్తి బాధ్యతలకు పునరంకితమవుతూ, తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం, సమగ్ర విద్యా ప్రణాళిక కొరకు జరిగే పోరాటాలకు సిద్ధం కాలి.

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. KUMAR RAJA

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | ■ | 3 | ■ | 4 | | ■ |
| 5 | ■ | 6 | | | | | ■ | 7 |
| 8 | 9 | ■ | ■ | | ■ | ■ | 10 | |
| ■ | | ■ | ■ | | ■ | ■ | | ■ |
| 11 | | 12 | | ■ | 13 | 14 | | |
| ■ | ■ | | ■ | 15 | ■ | | ■ | ■ |
| 16 | | ■ | ■ | | ■ | ■ | 17 | 18 |
| | ■ | 19 | | | | 20 | ■ | |
| ■ | 21 | | ■ | | ■ | 22 | | ■ |

### ఆధారాలు

– చక్రి

**అడ్డం**

1) పొలిమేర - లో హద్దు
4) చిన్న పిల్లల అరుపులు
6) అమ్మాయి పేరుతో కలిపి ఆంధ్ర నడి బొడ్డున ఉన్న నగరం
8) మరీ పొగుడుతూ ఉంటే ఇది ఊదుతున్నాడంటాం
10) భార్య యొక్క తల్లి
11) ఆశ్రమ కన్యను గాంధర్వ వివాహం చేసుకొని చివరకు నాకు తెలియదు పొమ్మన్న రాజు
13) రోడ్ల పక్కన చెట్లను నాటించిన చక్రవర్తి
16) తల్లీ బిడ్డల పేగు బంధానికి గుర్తుగా మానవ శరీరంలో కనిపించే చోటు
17) గూఢాచారి
19) కాలుష్యం లేకుండా దీన్ని కాపాడుకొంటేనే మానవులకు భవిష్యత్తు
21) కళ్లతో చూసిన వాడు
22) రాజులు యుద్ధంలో వాడిన వాహనం

**నిలువు**

2) సూర్యుడు. అబ్బాయి పేరు
3) మహా నగరంలో మాయ చేసే వాళ్లు
4) గదికి గదికి మధ్య అడ్డు ఉండేది
5) బాబాయి - లో ఉన్న స్వామి
7) ఈ నడక - మరీ నెమ్మది
9) ప్రపంచాన్ని అనారోగ్యంపాలు చేస్తున్న భూతం
10) ఆంధ్రలో ఉన్న అందాల లోయ
12) ఆంధ్రలో ఈ ఊరి దగ్గర రైలు తగుల బెట్టారు
14) ఏడ్పు
15) ఈ ప్రాజెక్టు ఆంధ్రులకు వరం
16) తాత పొట్ట
18) పండు లోపల మెత్తటి పదార్థం
19) పక్షములు గలది
20) తిరగబడిన యుద్ధం

(సమాధానాలు వచ్చే సంచికలో..)

## తెలుగు మధువు (తేటగీతి మాలిక)

తల్లిపాల రుచిని గల్గి తనరు భాష !
పుట్టతేనియల్ కన్నను పూల తేనె
కన్న తియ్యందనము గల కమ్ర భాష !
భాషలందు రా రాణియౌ భవ్య భాష !
మధుర ఫలముల మించిన మాధుర్యముతో
హంస నడకల బెడగుతో నలరు భాష !
సోమనార్యుని రచనల సొబగులొంది
నన్నయాదుల కలమున నాట్యమాడి
జానుతెన్గుగ వరలెను జగతియందు !
కథలు, కావ్యాలు, కమ్మని కైతలందు
పద్యగద్యములందున పరిఢవిల్లి
త్యాగరాజాది కృతులందు తనరుచుండి
భాషలందున లెస్సగా భరత భువిని
కృష్ణరాయల కొలువున కీర్తినొందె
నాంధ్ర ప్రజలకు తల్లియౌ యచ్చ తెలుగు !
అమ్మ నోటి నుండి కురిసెడమృత ధార
జుంటె తేనియల్ కన్నను, జున్నుకన్న
పటిక బెల్లము కన్నను పనసకన్న
తీపి ఖాద్యాల కన్నను దివ్యమైన
తెలుగు మధువును గ్రోలుచు తేజరిల్లు!!

– **పి.వి.శైలజ,** వెలగలేరు
జి.కొండూరు (మం), ఎన్.టి.ఆర్. జిల్లా

## పదవికాసం మే నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 కూ | 2 ర | ■ | 3 గో | ■ | 4 పో | డు | ■ |
| 5 జా | ■ | చ్ఛ | ■ | దా | ■ | తు | ■ | 6 ర |
| 7 వ | డ్డీ | ■ | 8 కా | వ | రం | ■ | 9 హ | ద్దు |
| ■ | ■ | 10 వ | ■ | రి | ■ | 11 స | ■ | ■ |
| 12 అ | మె | రి | కా | ■ | 13 అ | బ | ద్దా | లు |
| ■ | ■ | కి | ■ | 14 కా | ■ | ల | ■ | ■ |
| 15 నూ | క | ■ | 16 కో | కి | ల | ■ | 17 ని | 18 ద్ర |
| రు | ■ | 19 ఆ | ■ | నా | ■ | 20 రా | ■ | వం |
| ■ | 21 ఓ | టు | ■ | డ | ■ | 22 జు | న్ను | ■ |

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2024 జూన్ 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పద వికాసం మే నెల విజేతలు

పదవికాసం మే 2024 విజేతలు

1. **జి.భోగీశ్వరం,** ఎన్.సి.ఆర్.నగర్, కోట, నెల్లూరు జిల్లా
2. **పి.సాయిరాజు,** రిటైర్డ్ టీచర్, అమీనపురం, కృష్ణా జిల్లా
3. **ఎన్.వి.ఎస్.ఎస్.వి.భాస్కర్,** కట్టమూరు, పల్నాడు జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయబడుతుంది.

చిన్న కథ

# ఇష్టం తెచ్చిన తంటా...

ఎం.సాయిలక్ష్మి
వడవల్లి, ముదినేపల్లి, ఏలూరు జిల్లా



సుగుణాల రాశి "సురేఖ " సూదంటు రాయిలా ఏది చెప్పినా వెంటనే అతికించుకుంటుంది. అది చదువైనా లేదా మరో పనైనా అన్ని విషయాల్లో చలాకీగా నవ్వుతూ, నవ్విస్తూ తిరిగే బంగారు బొమ్మలా ఉండే అందమైన అమ్మాయి. ఆమెకు పువ్వులన్నా, చాక్లెట్లు అన్నా చాలా ఇష్టం. తల్లిదండ్రులకు గారాబాల పట్టి, ఆ ఇంటి పట్టపురాణి. వారిది మధ్య తరగతికి దిగువన ఉన్న కుటుంబం.

తండ్రి హరి ఓ ఆటో డ్రైవర్. తల్లి లత కుటుంబ జీవనం కోసం నాలుగు ఇళ్ళలో పాచి పని చేస్తుంది. వారికి లేక లేక కలిగిన ఏకైక సంతానం సురేఖ. ఒక్కగానొక్క బిడ్డ కావడంతో సురేఖకు మంచి చదువులు చెప్పించాలనుకున్నారు. ప్రవేటు స్కూలుకు పంపే స్థోమత లేకపోవడంతో ఊరికి దూరమైనా ప్రభుత్వ బడిలో చేర్పించారు. సురేఖ అంటే గారాబం కావడంతో చాక్లెట్లు కొనుక్కోమని డబ్బు ఇచ్చేవారు. తన అవసరాలు అన్ని ఎప్పటికపుడు తీర్చేవారు. అంతేతప్ప... తమ బిడ్డ ఎలా చదువుతోంది! తన అలవాట్లు ఎలా మారుతున్నాయి... అనే విషయాలు గమనించలేకపోయారు.

సురేఖ పదో తరగతి చదువుతూంది. శ్రద్ధగా చదవడంపోయి స్నేహితులతో కలసి కొత్త అలవాట్లు చేసుకుంది. ఆలస్యంగా ఇంటికి రావడం ... తరచు డబ్బులు కావాలని వేధించడం ప్రారంభించింది. ఈ కొత్త అలవాట్లు క్రమంగా ఆమె జీవితంలో అవలక్షణాలుగా మారిపోయాయి.

ఒక రోజు అర్థ సంవత్సరపు పరీక్షా ఫలితాలు ఇవ్వడం జరిగింది. ఎప్పుడూ అన్ని పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకునే సురేఖ ఇప్పుడు అన్ని సబ్జెక్టులలో తప్పడంతో క్లాస్ టీచర్ రాధిక సురేఖపై గట్టిగా కోప్పడింది. తలిదండ్రులను తీసుకువస్తేనే బడికి రావాలంటూ సురేఖను తరగతి మధ్యలోనే ఇంటికి పంపించేసింది.

తల్లిదండ్రులకు విషయం తెలిసిందే తడవుగా మరుసటి రోజు రాధికను కలవడానికి వచ్చారు. మీ అమ్మాయి చదువులో వెనకబడింది అంతే కాకుండా ఎదురుమాట్లాడుతుంది. క్లాసులు సరిగా వినడం లేదు... జాగ్రత్త! మీ బిడ్డ పట్ల శ్రద్ధ వహించాలి! పరిస్థితి చేజారిపోతే ప్రమాదం అంటూ హెచ్చరించింది.

ఆ రోజు నుండి సురేఖ ప్రతి చర్యను తల్లిదండ్రులు దూరం నుంచి గమనించడం మొదలు పెట్టారు. అంతే కాకుండా ఇంట్లో దాచుకున్న డబ్బులు కూడా పోతూండడంతో ఆమెపై అనుమానం ఇంకా బలపడింది. రోజూ సురేఖ బడికి వెళ్ళే క్రమంలో దారిలో ఒక షాపు దగ్గర ఆగడం, అక్కడ చాక్లెట్లు కొనడం గమనించారు. చాక్లెట్లు అమ్మేవాడు సురేఖతో బాటు ఆమె స్నేహితులు, మరికొందరి పిల్లలకు కూడా చాక్లెట్లు అమ్మడం గమనించారు. ఒకరోజు సాయంత్రం రోజూ చాక్లెట్లు ఎందుకు కొంటున్నావు... అని సురేఖను అడిగారు. రోజూ చాక్లెట్లు తినకపోతే తనకు నీరసం వస్తోందని, ఒళ్లంతా చిరుకుగా మారిపోతోందని... ఏమి చదవలేకపోతున్నానని చెప్పింది. ఈ విషయం టీచర్కు సురేఖ తలిదండ్రులు చెప్పారు. అప్పటికే మరికొంతమంది కూడా అదే విషయాన్ని రాధిక దృష్టికి తేవడంతో ఆమెకు అనుమానం వచ్చింది.

షాపు నిర్వహించే వాడు పిల్లలకు కొంతకాలంగా చాక్లెట్లు, బిస్కెట్లు పిల్లలకు అమ్ముతున్నాడు. అవి మత్తుమందు చాక్లెట్లు కావడంతో పిల్లలు అలవాటు పడ్డారు. సురేఖ కూడా వాటికి బానిసైపోయింది. తన స్నేహితురాళ్ళకు కూడా అలవాటు చేసింది.

తనకు ఎంతో ఇష్టమైన చాక్లెట్లు తినే అలవాటున్న సురేఖ చివరకు మత్తుకు బానిసైంది. అతని వలలో పడింది. తన స్నేహితులను కూడా ఆ ఉచ్చులో పడేలా చేసింది. ఇదంతా తెలుసుకునే సరికి తన జీవితం మత్తుకు బానిసగా మారి పోయింది.

"అలవాట్లు మంచివైతే పర్వాలేదు కానీ అవి ముంచేవైతేనే ఎవరి జీవితాలైనా చీకటిమయం చేస్తుంది. అంతా అయిపోయిన తర్వాత ఏం అనుకొని, ఏం లాభం?"

మొత్తం విషయం తెలుసుకున్న రాధిక తోటి టీచర్ల సహాయంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు కూడా చాక్లెట్లు అమ్మే వాడు ఆ చాక్లెట్లలో మత్తుమందు కలిపి అమ్ముతున్నాడని కనిపెట్టారు. వెంటనే అమ్మేవాడిని అరెస్టు చేసి జైలుకు పంపారు.

తర్వాత రాధిక టీచర్ అధికారుల సహాయంతో సురేఖను, ఆమె స్నేహితులను రిహాబిలేషన్ సెంటర్కి పంపి వారిని మత్తు అలవాటునుండి బయట పడేలా చేసింది. సురేఖలా మరెవరికి ఇలా జరగకూడదని, ముఖ్యంగా ఆడపిల్లలకు అలాంటి పరిస్థితి రాకూడదు అని ఆ రోజు నుండి పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ప్రారంభించింది.

సర్వేజనా సుఖినోభవంతు ....

# పుస్తకాల హోటల్



పిల్లల చేత సెల్‌ఫోను మరిపించి, పుస్తకాలు చదివిస్తూ, బువ్వ తినిపించేది ఎవరు? అనడిగితే ఠకీమని "ఇంకెవరు.. అమ్మ" అని చెబుతాం కదా. కానీ, ఇక్కడ ఆ పని చేస్తోంది ఒక హోటల్. మనం ఆ హోటల్‌కు వెళ్లి ఆర్డర్ ఇచ్చి "ఫుడ్ వచ్చేవరకు ఫోన్ చూసుకుంటాం" అంటే కుదరదు. "ఇదేం రూలండీ. ఫోన్ తియ్యకుండా ఎలా టైంపాస్ చెయ్యడం?" అనుకోకండి. అక్కడ మనతో మాట్లాడేందుకు వేలకొలదీ పుస్తకాలుంటాయి. అవి నవ్వుతూ మనల్ని పలకరిస్తాయి. ఇదంతా వినడానికే కాదు. అక్కడ తినడానికి, చదవడానికి కూడా చాలా బాగుంటుంది. ఫ్యామిలీతో ఆ హోటల్‌కు వెళ్తే, ఇంటిల్లిపాదికీ పనికొచ్చే పుస్తకాలు అక్కడ అందుబాట్లో ఉంటాయి. ఎవరికి నచ్చింది వారు చక్కా చదూకోవొచ్చు!

ఈ హోటల్ పెట్టింది ఎవరు? అంటే మళ్లీ 'అమ్మే' అని సమాధానం. అవును. చద్దన్నం లాంటి స్వచ్ఛమైన మనసున్న ఓ 74 నాలుగేళ్ల పెద్దమ్మ మదిలోని ఆలోచనే ఈ హోటల్. ఆమె పేరు భీమాబాయి జోంధాలే. మహారాష్ట్రలోని నాసిక్‌లో 'బుక్ హోటల్' పేరుతో దీనిని నడుపుతోంది.

భీమాబాయికి చిన్నప్పుడు చదువంటే చాలా ఇష్టం. పుస్తకాలంటే ప్రాణం. పేదరికం ఆమెను పుస్తకాల నుంచి పన్నెండేళ్లకే దూరం చేసింది. ఆరో తరగతిలోనే ఇంట్లో వాళ్లు ఆమెకు పెళ్లి చేసి, అత్తింటికి పంపేశారు. భర్త తాగుబోతు. బాధ్యత లేని మనిషి. ఇంట్లోకి ఏమీ తెచ్చిపెట్టేవాడు కాదు. దీంతో, చాలా చిన్నప్పుడే బండెడు సంసారాన్ని ఈదాల్సిన బాధ్యత ఆమెపై పడింది. ఈ బతుకు పోరాటంలో ఆమె చదువు ఆశ నెరవేరకుండా పోయింది! భర్త బలాదూరుగా తిరిగేవాడు. ఇరవై ఏళ్ల వయసైనా దాటకుండానే ఆమెకు ఇద్దరు పిల్లలు. వారిని పెంచుకుంటూ వ్యవసాయం చేసేది. తాగుబోతు భర్తతో వేగలేక అల్లాడిపోయింది. ఇంటిపనీ, బయటపనీ, పొలం పనులూ అన్నీ నెత్తిన పడ్డాయి. ఆమె పిల్లలూ ఆమెతో పాటే కష్టపడేవారు. ఎలాగోలా పొలం ఆధారంగా కుటుంబాన్ని నడుపుతున్న సమయంలో ఆ పొలాన్ని కూడా తాగుడు కోసం ఆమె భర్త అమ్మేశాడు. ఈ పరిస్థితి ఆమెను మరింతగా కుంగదీసింది. తన బిడ్డల కోసం కంచంలో ఇంత బువ్వ పెట్టడానికి వేరే వాళ్ల పొలాల్లో గంటల తరబడి కష్టపడేది. తల్లి కష్టాన్ని అర్థం చేసుకున్న పిల్లలు ఇద్దరూ ఆమె వెన్నంటే ఉన్నారు. బాధ్యతలను, బాధలను ఆనందంగా పంచుకున్నారు. తల్లిలాగే చదువుకోవాలనే తపన ప్రవీణ్‌కు బాగా ఉండేది. కానీ, కుటుంబం కోసం పని వెతుక్కోవల్సి వచ్చింది. ఒక దిన పత్రిక పంపిణీ పనిలో చేరాడు. తన చదువుకు తానే డబ్బు సమకూర్చుకున్నాడు. తర్వాత వారి కుటుంబం 2008లో నాసిక్ నగరానికి మారింది. పుస్తకాల పట్ల ఆసక్తితో ఉన్న ప్రవీణ్ పుస్తక ప్రచురణ సంస్థ మొదలు పెట్టాడు. తల్లి ఎంతో సంతోషించింది. అంతా బాగానే నడుస్తోంది అనుకున్నంత లో ప్రచురణ సంస్థను మూసివేయాల్సి వచ్చింది. అప్పటికే వారి వద్ద మరాఠీ భాషా పుస్తకాలు కొన్ని మిగిలిపోయాయి. భీమాబాయి కూతురి సహాయంతో ఒక చిన్న టీ స్టాల్‌ను ప్రారంభించింది. అక్కడ పుస్తకాలను ఉంచి, అక్కడికి వచ్చేవారిని టీ తయారయ్యేలోగా చదవమని ప్రోత్సహించేది. ఆ విధంగా అక్కడికి వచ్చే టీ ప్రియులకు పుస్తక పఠనం ఒక అలవాటుగా మారింది. వ్యవసాయం చేసుకోవాల్సిన వారు ఇలా రోడ్ల మీద టీ అమ్ముకోవటం ఏమిటని గ్రామస్తులు, బంధువులు సణుక్కున్నా ఆమె పట్టించుకోలేదు. ఫోన్లు లేవు, పుస్తకాలు మాత్రమే!

2010లో భీమాబాయి తన ఇద్దరు బిడ్డలతో కలిసి, ఇప్పుడు నడుపుతున్న అజ్జిచ్య పుస్తకాంచ హాటల్‌ను ప్రారంభించింది. టిఫెన్లు, భోజనాల తయారీ కూడా మొదలు పెట్టారు. హోటల్‌కి వచ్చేవారు అదే పనిగా ఫోన్ చూడడం, తోటి వారితో మాటలు లేకుండా గడపటం భీమాభాయికి నచ్చలేదు. దీంతో, ఈసారి ఎక్కువ చోటు కూడా ఉంది కాబట్టి, మరిన్ని పుస్తకాలు రప్పించారు. అన్ని వయసుల వారికి పనికొచ్చే పుస్తకాలు అక్కడ అమర్చారు. "ఇక్కడ ఫోన్లు నిషేధం. చక్కగా పుస్తకాలు చదువుకొండి. తరువాత కడుపునిండా ఆరగించండి." అని బోర్డు కూడా పెట్టించింది ఆమె. దీంతో, అది పుస్తకాల హోటల్‌గా అందరిలోనూ ప్రచారం జరిగింది. ఇప్పుడు అక్కడి వచ్చినవారెవరకూ పుస్తకాలు చదవకుండా ఉండరు. కొంతమందైతే పుస్తకాల కోసమే ఆ హోటల్‌కు వస్తుంటారు. వచ్చినవాళ్లు చదువుకుంటూ పుస్తకాల్లో నిమగ్నమైపోతే, తన చిన్ననాటి ఆశను వారిలో చూసుకుంటూ మురిసిపోతుంది భీమాబాయి. 25 పుస్తకాలతో రోడ్డు పక్కన చిన్న టీస్టాల్‌గా ప్రారంభించారు. ఇప్పుడు 5000 పుస్తకాలున్న చక్కని లైబ్రరీ హోటల్‌గా విజయవంతంగా నడుపుతున్నారు. అక్కడి భాషలో 'అజ్జిచ్య పుస్తకాంచ హాటల్' అని ఉంటుంది. చదవడానికి విలువైన పుస్తకాలతో పాటు, తినడానికి రుచికరమైన భోజనం అందిస్తూ హోటల్‌ను ఎంతో ఆహ్లాదంగా, విజ్ఞానదాయకంగా నడుపుతున్న ఆజీ అమ్మ ఉత్సాహం ముందు 74 ఏళ్ల వయసు కనిపించదు. భీమాబాయి అమ్మ హోటల్‌కు వచ్చిపోయే అతిథులను చిరునవ్వుతో పలకరిస్తుంది. కష్టమర్ల ముఖాల్లోని టెన్షన్లు, హడావిడి జీవితాల్లోని గందరగోళాలన్నింటినీ మాయమై ప్రశాంత వాతావరణంలో మనసు ఉల్లాసం కలిగేలా ఎప్పుడూ హోటల్ వాతావరణాన్ని ఉంచుతుంది. హోటల్ అంతా కలియదిరుగుతూ కష్టమర్లను పలకరిస్తూ ఓ చక్కని పుస్తకాన్ని అందిస్తూ, కమ్మనైనా ఆహారాన్ని వడ్డిస్తూ ఆమె ఎప్పుడూ బిజీగా గడుపుతుంది. నా కస్టమర్లందరూ ఆ పుస్తకాలను ఎంతో ఆసక్తిగా చదువుతున్నప్పుడు, వారిలో చాలామంది ఇక్కడ ఉన్నారని కూడా మరిచిపోతారు. అంతగా లీనమై చదివే వారిని చూసి నా మనసు గర్వంతో ఉప్పొంగుతుంది" అని ఆమె నవ్వుతూ చెబుతోంది. **(ప్రజాశక్తి దినపత్రిక సౌజన్యంతో)**




యుటియఫ్ వ్యవస్థాపక నాయకులు అమరజీవి దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి సభ మే 2న ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాలు బాపట్లలో జరిగింది. తొలుత రామిరెడ్డి చిత్రపటానికి యుటియఫ్ సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకత్వం ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన స్మారకోపన్యాసంలో ముఖ్య వక్తగా హాజరైన పిడిఎఫ్ పూర్వపు ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ 'ప్రజాస్వామ్య -సవాళ్ళు' అనే అంశంపై ప్రసంగించారు.

ఎంవిఎస్ శర్మ ప్రసంగిస్తూ "ప్రజాస్వామ్యం అంటే పార్లమెంటరీ రాజకీయాలు కాదు. ప్రజల చైతన్యంతోనే ప్రజా స్వామ్యం పరిఢవిల్లుతుంది. అయితే ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యానికి పెద్ద ముప్పు ఏర్పడబోతున్నది. పాలకపార్టీలు మతం, కులం పేరుతో ప్రజలను విడదీస్తున్నాయి. ప్రశ్నించే ప్రజాస్వామిక వాదులను నిర్బంధిస్తున్నాయి. వారు నోరు నొక్కేస్తున్నాయి. అవసరమనుకుంటే హత్యలు కూడా చేస్తున్నాయి. ఎమర్జెన్సీ రోజుల్లో ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడే యోధులకు గ్రామాలు రక్షణనిచ్చాయి. దీనికి కారణం ఆ గ్రామాలలో నివసించే ఉపా ధ్యాయుడే. పూర్వ కాలంలో ఉపాధ్యాయుడు గ్రామంలోనే నివసిస్తూ ఆ గ్రామానికి తలలో నాలుకగా వ్యవహరించేవారు. అందుకే 1977 ఎమర్జెన్సీ తర్వాత బెంగాల్‌లో టీచర్లే ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యారు. ప్రస్తుత పాలకులు ప్రజాస్వామ్య విఘాతకులుగా వ్యవహరిస్తున్న తీరును విద్యా వంతులుగా మనం అర్థం చేసుకోవాలి.

రామిరెడ్డి గారు ఒక ఆదర్శవంతమైన ఉపాధ్యాయుడే కాక మంచి ప్రజా ప్రతినిధి కూడా. ఆయన ఎమ్మెల్సీగా ఉన్న రోజుల్లో ఆయనతో అనేక అనుభవాలు నాకున్నాయి. శాసనమండలిలో ప్రస్తావించేందుకు ప్రజల సమస్యలను అధ్యయనం చేసే తీరు అందరికి ఆదర్శంగా ఉండేది. సమస్యలు ఎలా ప్రస్తావించాలో... ఎలా పరిష్కరించాలో ఆయనను చూసి నేర్చుకోగలిగాం.

రామిరెడ్డి గారి బాటలో నడుస్తూ దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మనమంతా సదా సంసిద్ధంగా ఉండాలి. అదే రామిరెడ్డిగారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి" అన్నారు.



ఈ సందర్భంగా జరిగిన సభను యుటియఫ్ రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు కె.జోజయ్య ప్రారంభిస్తూ దాచూరి రామిరెడ్డి గారు ప్రజల సమస్యలపై స్పందించే వ్యక్తి అని, మంచి ఉపాధ్యా యుడుగా ఉంటూ తన చుట్టూ ఉండే ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కూడా కృషి చేసేవవారన్నారు. ఆయన నిరంతర అధ్యయన శీలి అని, ఉపా ధ్యాయ ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా క్రమశిక్షణ గల అనేక మంది కార్యకర్తలను తయారు చేసారన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాన్ని విస్తృత పరిచేందుకు 14 సం॥లు సర్వీసును వదులుకుని స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఉద్యమానికి పూర్తికాలం వెచ్చించారన్నారు. ఎమ్మెల్సీగా రెండు మార్లు ప్రాతినిధ్యం వహించి శాసనమండలి వేదికగా ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేసారన్నారు. అందరికి ఆదర్శ నాయకుడు అన్నారు.



పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ భారత దేశంలో పార్లమెంటరీ డెమోక్రసీ ఎల్లపుడు ఉండాలని మనం కోరుకోవా లన్నారు. భారత పార్లమెంట్‌కు ప్రాథమిక హక్కులను సవరణ చేసే హక్కు వుందని కాని రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు లేదని భారత అత్యున్నత న్యాయ స్థానం తీర్పునిచ్చిందన్నారు. ఫెడరలిజం, సెక్యులిజం, పార్లమెంటరీ డెమోక్రసీ, ఇండిపెండెంట్ జ్యూడిషియల్ భారత రాజ్యాంగం మౌలిక స్వరూపం అన్నారు. రాబోయే కాలంలో భారత రాజ్యాంగం ఈ లక్షణాలను కలిగి ఉంటుందా? ప్రస్తుత మౌలిక స్వరూపం కొనసాగుతుందా అనేది ప్రశ్నార్ధకంగా మారనుంది అన్నారు. ప్రతి ఒక్కరు పార్లమెంటరీ ప్రజా స్వామ్యాన్ని కాపాడుకో వాలన్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలను ఉపాధ్యాయుల అధ్యయనం చేయాలని, చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు.

(తరువాయి 20వ పేజీ )

# ప్రాతినిధ్యాలు

**08.04.2024**

ఏపిజిఎల్ఐ వెబ్‌సైట్‌ని ఆన్‌లైన్ చేయడం వల్ల ఉపాధ్యాయుల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని భావించాము. కాని, ఆఫ్‌లైన్‌లోకంటే ఆన్‌లైన్‌లో సమస్యలు ఎక్కువగా ఉత్పన్నమవు తున్నాయి. దీనివలన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ఆన్‌లైన్ చేయడం వల్ల ఏర్పడిన సమస్యలను వాటి పరిష్కారానికి సంబంధించి కొన్ని సూచనలు పరిగణలోకి తీసుకుని సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా కోరుతూ ఏప్రిల్ 8న ఏపిజిఎల్ఐ నిధిభవన్ డైరక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**15.04.2024**

2023 జూన్‌లో సాధారణ బదిలీలు నిర్వహించారు. ఈ బదిలీలలో వేరే పాఠశాలలకు బదిలీ అయినప్పటికీ, రిలీవర్ రాకపోవడం వల్ల, అదే పాఠశాలలో కొనసాగుతున్నారు. దీనివల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.

కావున బదిలీ అయి రిలీవర్ రాక రిలీవ్‌కాని వారిని ఈ విద్యా సంవత్సరం చివరి పనిదినం 2024 ఏప్రియల్ 23న బదిలీ కోరుకున్న పాఠశాలకు రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు ఇప్పించవలసినదిగా కోరుతూ ఏప్రిల్ 15న పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**29.04.2024**

పార్వతీపురం మన్యం జిల్లాలో సిఆర్‌టిలను రెగ్యులరైజేషన్ చేసే సందర్భంలో స్థానిక సిబ్బంది ఆర్థిక అవినీతి పాల్పడ్డారని ఆరోపణలు వున్నాయి. అలాగే ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లలో పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో ఒక నిబంధన, సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఒక నిబంధనని పాటించారు.

ఈ అంశములను పరిశీలించి ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు విషయంలో ఒకే నిబంధన వుండేటట్లు, సిఆర్‌టిల రెగ్యులరైజేషన్ సందర్భంగా వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఏప్రిల్ 29న గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**29.04.2024**

స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్లస్ టూ హైస్కూల్స్‌లో ఇంటర్మీడియట్ తరగతులు బోధించేందుకు నియమించి యున్నారు. అయితే ఈ పాఠశాలల్లో తగిన ఉత్తీర్ణత సాధించని సందర్భంలో ఫెయిల్ అయిన వారికి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు అదనపు తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ఒకవైపు వేసవి తీవ్రతలు, మరోవైపు ఎన్నికల డ్యూటీలు నేపథ్యంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు అదనపు తరగతులు నిర్వహించడంలో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. విద్యార్థులు కూడా ఆ సమయంలో పాఠశాలకు హాజరుకావడానికి ఇబ్బందులు పడుతున్నారు. వారికి మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా కల్పించవలసి ఉంది.

ప్లస్ టూ తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఏపి లీవ్ రూల్స్, 1933 ప్రకారం 30 రోజుల సంపాదిత సెలవు మంజూరు చేయుటకు తగు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరుతున్నాము. మరియు విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా అవసరం మేరకు ఉదయం పూట తరగతులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అలాగే క్రొత్తగా మరొక 210 పాఠశాలల్లో ప్లస్ టూ తరగతులు 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నట్లు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసియున్నది. ఈ పాఠశాలలకు ఇంటర్మీడియట్ తరగతులు బోధించేందుకు ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన నియమించవలసిందిగా కోరుతూ ఏప్రిల్ 29న పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**10.05.2024**

గత విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీస్ వివరాలతో కూడిన సమాచారాన్ని పాఠశాల విద్యాశాఖ TISలో నమోదు చేసియున్నది. ఈ సందర్భంలో కొద్దిమంది ఉపాధ్యాయుల పుట్టిన తేదీ, పేరు, సర్వీస్‌లో చేరిన తేదీ తప్పుగా నమోదు చేసుకొని యున్నారు. దీనివలన ఉద్యోగ విరమణ సందర్భంలోనూ అలాగే వివిధ సమాచారం పంపించే సందర్భంలో సమస్యలు ఎదురవుతు న్నాయి.

కావున రాబోయే విద్యా సంవత్సరానికి ముందే సర్వీస్ వివరాలతో కూడిన TISలో మార్పులు, చేర్పులు చేసుకొనటకు అవకాశం కల్పించవలసిందిగా కోరుతూ మే 10న పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్‌కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**10.05.2024**

2022 జూన్‌లో జిఓ 180 ద్వారా మున్సిపల్ ఉపాధ్యాయుల పర్యవేక్షణ బాధ్యత పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి తీసుకుని రాబడింది. పాఠశాల విద్యాశాఖలోకి పర్యవేక్షణలోనికి మున్సిపల్ ఉపాధ్యాయులు రావడం ద్వారా మండల / జిల్లా పరిషత్ / ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సదుపాయాలు కల్పించబడతాయని చెప్పడం జరిగింది. కాని ఆచరణలో బదిలీలు, ప్రమోషన్లు అలాగే పిఎఫ్ ఖాతాలు ఇంతవరకు ప్రారంభించబడలేదు. సిఎఫ్ఎంఎస్ జీతాల బిల్లుల సైట్‌లో పిఎఫ్ ఖాతాలు లేకుంటే మే 2024 జీతాల బిల్లులు సబ్‌మిట్‌కి అవకాశం ఇవ్వమని చెప్పియున్నారు.

కావున మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాలను ప్రారంభించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ మే 10న పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్‌కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**10.05.2024**

ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీస్ అంశాలలో ప్రధానంగా పుట్టిన తేదీ, పేరు, ప్రారంభ సర్వీస్ తేదీ తప్పులుగా నమోదు కాబడినవి. దీనివలన ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ మరియు ఇతర అంశాల సమాచారాన్ని సబ్‌మిట్ చేసే సందర్భంలో ఇబ్బందులకు గురి అవుతున్నారు.

కావున ఉపాధ్యాయులు సర్వీస్ అంశాలలో మార్పులు, చేర్పులకు స్థానికంగా వున్న డిడిఓ లేదా ఎస్‌టిఓలకు అవకాశం కల్పించడానికి తగు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరుతూ మే 10న పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్‌కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

విరామం ఎరుగని కలం యోధుడు, ఉద్యమ నేత

# మైనేని వెంకటరత్నం



మన ఉద్యమ నాయకులు

**"ఈ రోజు పునాదిపైన**
**రేపటి భవనం నిలుచును**
**మానవ మహితా శక్తులు**
**రూపుదాల్చి పెంపొందును"** – భవిష్యదాశావాదం

**"ఆయన ఉద్యమ రథసారథి**
**బ్రతుకు వయోనిధికొక వారధి"** – ఉద్యమ పితామహులు చెన్నుపాటికి నీరాజనం

**"ఉత్తుత్తి మాటలతో**
**ఊకదంపు కేకలొద్దు**
**పాత ప్రభుత్వ పద్ధతులను**
**చేతనయితే చేయ్ రద్దు"** – కర్తవ్య నిర్దేశం

- ఇవి మైనేని కవితల నుండి ఉటంకింపులు

మైనేని సాహిత్యాభిమానులకు కవిగా, రచయితగాను, శ్రోతలకు గంభీరమైన కంఠస్వరంతో భావానికి అనుకూలంగా హెచ్చుతగ్గులను పలికించే వక్తగాను, ఉద్యమ పరంగా చేపట్టే ఆందోళనలు ప్రదర్శనల లాంటి కార్యక్రమాలు నిర్వహించే కార్యకర్తలకు వారిని నడిపించే ఉద్యమ నాయకుడుగాను, యువ రచయితలకు, కళాకారులకు ప్రోత్సాహకుడుగాను కనిపిస్తారు. వృద్ధులలోని పెద్దతనం, యువకులలోని ఉత్సాహం, చిన్న పిల్లలలోని చిరునవ్వులతో కూడిన అమాయకత్వం ఆయనలో మూర్తీభవించి వున్నాయి. అందుకే ఆయన అన్ని వయస్సుల వారికి అత్యంత ఆప్తుడు.

**బాల్యం, విద్యాభ్యాసం**

గుంటూరు జిల్లా తెనాలి తాలూకాలోని అమృతలూరు మధ్య తరగతికి నిలయమైన పెద్ద గ్రామం. గాంధీజీ ఉద్యమాలతో ఎన్నదగిన సంబంధాలు వున్న గ్రామం. మైనేని వెంకటకృష్ణయ్య గారు ఆ గ్రామ పెద్దలలో ఒకరు. వెంకట కృష్ణయ్యల పెద్ద కుమారుడు వెంకటరత్నం. జననం 29.10.1928.

ఆ గ్రామంలోని సంస్కృత పాఠశాల పేరెన్నికగన్నది. కులమత వివక్షత లేకుండ అక్కడ సంస్కృతం మాధ్యమంగా విద్యాభ్యాసనం జరుగుతుండేది. సుదూర ప్రాంతాల నుండి ఎంతోమంది వచ్చి విద్యాభ్యాసం చేసేవారు. ఆ సంస్కృత పాఠశాలలో వెంకటరత్నం విద్యాభ్యాసం కొనసాగింది.

1940 తరువాత అమృతలూరులో వామపక్ష ఉద్యమం వేళ్లూనుకున్నది. బాల, విద్యార్థి, యువజన రైతు, మహిళ, వ్యవసాయ కార్మిక ఉద్యమాలు అభివృద్ధి చెంద సాగాయి. నాయకుల నేకులు తరచుగా వచ్చేవారు. రాజకీయోపన్యాసాలు, సంఘ సేవా కార్యక్రమాలు సంస్కరణ వివాహాలు విరివిగా జరిగేవి. మైనేని గారి ఇల్లు అన్నిటికీ కేంద్రంగా వుండేది. ఈ వాతావరణంలో పుట్టి పెరిగిన మైనేనికి సమాజంలో పీడిత పీడక వర్గాలున్నాయని, పీడితులు సమైక్యంగా పోరాటాలు చేయడం ద్వారానే అత్యధిక ప్రజానీకం తమ హక్కులు ప్రయోజనాలు సాధించుకొనగలరని, బ్రతుకులు బాగు చేసుకొనగలిగారనే సామాజిక దృక్పథం అలవడింది.

1947, 48లలో బందరు తాలూకాలోని చిట్టిగూడూరు లోని సంస్కృత కళాశాలలో భాషా ప్రవీణ చదివారు. ప్రతిరోజు సాయంత్రం మైనేని భావసారూప్యం గలవారితో కలిసేవారు. వారితో సామాజిక రాజకీయ పరిస్థితులను చర్చించేవారు. అప్పుడే చదువు బ్రతుకుదెరువుకే గాక సమాజ శ్రేయస్సుకి వినియోగించాలని దృఢ నిశ్చయానికి వచ్చారు.

**తొలి ఉద్యోగం – ఉద్వాసన**

మైనేని గారి తండ్రి వెంకట కృష్ణయ్య కమ్యూనిస్టు పార్టీ సహాయ సహకారాలతో గ్రామ పంచాయితీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ప్రత్యర్థులు సహించలేక సిరిపురం ఉన్నత పాఠశాలలో తెలుగు పండితునిగా పని చేస్తున్న మైనేని ఉద్యోగం ఊడగొట్టించి పగదీర్చుకున్నారు. తరువాత మైనేని తిమ్మ సముద్రం ప్రైవేట్ పాఠశాలలో పండితునిగా చేరి, వృత్తిలో పనిచేస్తూ ఆటుపోటులనేకం చవిచూసారు.

**ఉపాధ్యాయునిగా మైనేని**

పంచె, లాల్చీతో తెలుగుతనం, చెరగని చిరునవ్వు, గంభీరమైన కంఠస్వరం – ఇవన్నీ మూర్తీభవించిన రూపం మైనేని. పాఠాన్ని కేవలం చదివి చెప్పడంగాక పూర్వాపరాలను వివరించడం,

పాఠంలోని అంశాలను సమకాలీన సమస్యలకు అన్వయించి చెప్పడం, సంబంధిత ఇతర పుస్తకాలను చదవమని ప్రోత్సహించడం, వెనుకబడిన వారి వెనుకబాటుతనానికి కారణాలను సానుభూతితో విని అధిగమించేందుకు తోడ్పడడం – లాంటివి ఉపాధ్యాయుని కర్తవ్యాలుగా గుర్తించిన మైనేని వాటిని ఎప్పుడూ విస్మరించలేదు. వీటికి తోడు ఆయన గళమెత్తి పద్యాలు, పాటలు పాడడం విద్యార్థులను విశేషంగా ఆకర్షించేది. ఆయన పనిచేసిన పాఠశాల లన్నింటిలోనూ తెలుగు పీరియడ్ ఎప్పుడొస్తుందా అని విద్యార్థులు ఎదురు చూసేవారు.

విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వంలో శిక్షణ ఇచ్చి పోటీలు నిర్వహించేవారు. నాటికలు వ్రాసి పిల్లలచేత ఆడించేవారు. ఆటలంటే ఆయనకు చాలా ఇష్టం. స్వయంగా మంచి కబాడీ ఆటగాడు. కొంతకాలంపాటు టీచర్స్ టీమ్‌ని ఆర్గనైజ్ చేసాడు. పిల్లలకు దగ్గరుండి మెలకువలు నేర్పేవాడు. కేవలం పాఠాలేగాక ఆటలు పాటలు నాటికలు, వక్తృత్వం రచనా వ్యాసంగం అన్నింటిలో పిల్లలతో కలిసిమెలిసి ప్రోత్సహించే మైనేని అంటే విద్యార్థులకు ఎంతో ఇష్టం.

ప్రాథమిక పాఠశాల నుండి కళాశాల చదువు పూర్తయ్యేటప్పటికి విద్యార్థి ఎంతోమంది ఉపాధ్యాయుల వద్ద చదువుకుంటాడు. కాని తనపై చెరగని ముద్ర వేయగలిగిన ఒకరిద్దరు ఉపాధ్యాయుల్ని మాత్రమే గుర్తుంచుకుంటాడు. అలా, విద్యార్థులకు కలకాలం గుర్తుండే ఉపాధ్యాయుడు మైనేని.

**రచయితగా మైనేని**

"తెలుగు జాతిని తెరలు తెరలుగా, కారుచీకటి కమ్మినప్పుడు, మూఢ ఛాందస గాఢరుగ్మత, మూలుగుల్లో చొచ్చినప్పుడు" సాంఘిక సంస్కరణలకు ఉద్యమ రూపం ఇచ్చిన కందుకూరి వీరేశలింగం పంతులుగారు 'మంచిగతమున కొంచెమేనోయ్, మందగించక ముందు కడుగేయ్' అని వెన్నుదట్టి ముందుకు నడిపిన గురజాడ, వేల కంఠాలతో మతాన్ని గతాన్ని స్తుతిస్తున్నప్పుడు, మతాన్ని గతాన్ని నిరసించి వాస్తవ పతాకనెత్తిన కవిరాజు త్రిపురనేని రామస్వామి; శ్రామిక జనవిముక్తి కొరకు కలంపట్టి సమ్మె కట్టిన కూలీల, సమ్మెకట్టిన కూలీల భార్యల బిడ్డల ఆకలి చిచ్చుల హాహాకారాన్ని వినిపించి మరో ప్రపంచానికి మార్గం చూపిన శ్రీశ్రీల రచనలు మైనేనిపై చెరగని ముద్ర వేసాయి.

1950 దశకంలో అభ్యుదయ రచయితల సంఘం తెనాలి తాలూకా పెదపూడిలో సమావేశాలు, యువ రచయితలకు తరగతులు నిర్వహించింది. మైనేని ఆ తరగతులకు హాజరయ్యారు. సాహిత్య ప్రయోజనమేమిటి? ఏం వ్రాయాలి? ఎందుకు వ్రాయాలి? ఎవరికొరకు వ్రాయాలి?– లాంటి ప్రశ్నలకు ఆయనకు ఆ తరగతులలో స్పష్టమైన జవాబులు లభించాయి.

విద్యార్థులు ఉపాధ్యాయులతోపాటు విద్యారంగాన్నే గాక మొత్తం సమాజాన్ని సమస్యల కారుచీకట్లు కమ్ముగొనడం గమనించాడు మైనేని. కలాన్ని టార్చిలైటుగా ఉపయోగించాడు. ముందుబాట ఆయన చూస్తూ రచనల ద్వారా ఇతరులకు చూపించాడు.

'శ్రేయోరాజ్యంలో పానకాల రాయుడు', 'సహజీవన సార్థక్యం' 'విఫలంగాని విజిట్' – లాంటి వ్యంగ్య కథానికలు విద్యారంగంలోని కాలుష్యానికి పట్టిన నిలువు టద్దాలు.

'బాలచంద్రుడు', 'సీతాపహరణం' – బాలల కొరకు రాయబడిన వీధి భాగవతాలు. 'అమ్మా–నాన్న', 'రిహార్సలు' – బాలల నాటికలు 'దేశం గర్జించింది' – గేయ రూపకం.

'రామరాజ్యంలో రాబందులు' 'స్ట్రగుల్' – సీరియల్ కథలు.

'జీవితం శాపమా?' 'కాంతిరేకలు' – నవలలు

'మరణంలేని మనిషి' 'కుర్చీ ఆత్మకథ' – లాంటి కలకాలం వుండే కథలు – ఇంకా ఎన్నో స్కెచెస్, వ్యాసాలు, మినీ కవితలు, కార్టూన్ కవితలు – ఎన్నో – ఎన్నెన్నో–

'ఆకలి బాధల జీవలోకం' ఆయన కథా వస్తువు.

హీనులు దీనులు పీడితులు తాడితులు కథా నాయకులు.

'రగిలే బాధల వేదనల ప్రతిఘటనల పిడుగుల చప్పుడు' – ఆయన రచనల ప్రతిధ్వని.

"నవ మానవ లోకానికి శ్రీకారం పలకాలని, విజ్ఞానం దరహాసం చీకటిపై గెలవాలని, అలుపెరుగని పోరాటం తుదికంటా సాగించిన" విరామమెరుగని కలం యోధుడు మైనేని.

**సంపాదకులుగా మైనేని**

మైనేని 'ఉపాధ్యాయ' పత్రిక సంపాదకులుగాను, ఐక్య ఉపాధ్యాయ పత్రిక 1975లో ప్రారంభించినప్పటి నుండి ఆయన తుదిశ్వాస విడిచేవరకు అనగా 1990 వరకు దానికి ప్రధాన సంపాదకులుగాను పనిచేసారు.

ఉపాధ్యాయుల సమస్యలేగాక మొత్తం విద్యారంగం ఎదుర్కొనే సమస్యల్ని ఎత్తిచూపేందుకు, ఉపాధ్యాయులలో ఉద్యమపరమైన చైతన్యాన్ని, పఠనాశక్తిని, సృజనాత్మకతను, సామాజిక స్పృహను పెంచేందుకు పత్రికలో ఉద్యమ వార్తలతోపాటు సమస్యాతోరణం, కథలు – గేయాలు, మీరు చదివారా? ఆర్థికరంగం, విజ్ఞాన వీధి, ప్రశ్నోత్తరాలు గుసగుసలు, పలుకులు – ములుకులు – లాంటి పలు శీర్షికలు ప్రవేశ పెట్టారు. సమస్యల్ని యధాతథంగా ప్రచురించడం గాక వాటినాధారం చేసుకుని కథలల్లేవారు. కవితలు రాసేవారు. యువకుల్ని ప్రోత్సహించి రాయించేవారు. ఆధునిక విజ్ఞానాన్ని అందించే వ్యాసాలను సేకరించి అనువాదాలు చేయించేవారు. ముఖ్యంగా ఆయన ప్రవేశపెట్టిన శీర్షిక 'గుసగుసలు' అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టించేది; రైళ్లు పరుగెత్తించేది. కార్టూన్ల వ్యంగ్య వైభవాన్ని ఎత్తిచూపే కవితామయమైన వ్యాఖ్యలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. మైనేని పత్రిక విశేషాదరణ పొందింది. 'ఐక్యఉపాధ్యాయ' పత్రికకు విజ్ఞానం కలిగించే విద్యాబుద్ధులు గరపి ఆధునికతను సమగూర్చినవాడు మైనేని.

**యువ రచయితలకు ప్రోత్సాహం**

మైనేని యువ రచయితలకు ఇచ్చే ప్రోత్సాహం అపూర్వం, అనితర సాధ్యం. యువ రచయితలు పంపిన గేయాలలో వస్తువు, సంవిధానం - రెండూ అంత బాగా లేకపోయినప్పటికీ వాటికి కొంత మెరుగులు దిద్ది పత్రికలో వేసేవారు. గేయాన్ని పంపించిన రచయిత తాను వ్రాసిన దానిని పత్రికలో అచ్చయిన దానిని పోల్చి చూచు కొనేవారు. మైనేని దిద్దిన మెరుగులు గమనించేవారు. తదుపరి రచనలో అభివృద్ధి కనబరచ గలిగేవారు. మైనేని పత్రిక అచ్చుకు ఇవ్వగానే 'మీరు వ్రాసిన గేయం / కథ / వ్యాసం ఈ నెల పత్రికలో వస్తుంది' అని రచయితలకు ఉత్తరాలు రాసేవారు. రచయిత పత్రిక రాక కొరకు ఎదురు చూస్తుండేవారు. తదుపరి రచనకు పథకం సిద్ధం చేసుకొనేవాడు. ఈ విధంగా మైనేని యువ రచయితలకు పోస్టల్ ట్యూషన్ నిర్వహించాడని చెప్పడం ఏ మాత్రం అతిశయోక్తి కాదు. మైనేని ప్రోత్సాహంతో కలం పట్టి కవులుగా కథకులుగా ఎదిగినవారు ఈనాడు ఆంధ్ర నాట ఎందరో వున్నారు. ఆయనకు ఎందరో శిష్యులు. మరెందరో ఏకలవ్య శిష్యులు.

వివిధ జిల్లాలకు మైనేని వెళ్లినప్పుడు సమావేశానికి ముందుగాని తరువాతగాని ఆ ప్రాంతంలో గల రచయితలలో ముచ్చటించేవాడు. సూచనలిచ్చేవారు. ఆయన సూచనలు రచయితలకు వెన్నుదట్టి ప్రోత్సహించేవి. అంతేగాక "ఆకాశంలో హరివిల్లు లాంటి పాలకవర్గాల బూటకపు పథకాలు" "కట్టకుండానే కూలిపోయిన బ్రిడ్జిపై బిల్లు చేసుకుని సంచులు నింపుకున్న కాంట్రాక్టరు" - లాంటి పత్రికలలో వచ్చే వార్తలను యువ రచయితల దృష్టికి తీసుకునివచ్చి "దీనిపై ఒక కథ ఎందుకు రాయ కూడదు? దీనిపై ఒక గేయం ఎందుకు రాయకూడదు?" లాంటి పజిల్స్ ఇచ్చి వారి సృజనాత్మకతను ప్రోత్సహించేవారు.

**కలం గళం సారించగల సవ్యసాచి**

మైనేనిది స్ఫురద్రూపం; శ్రావ్యమైన కంఠం - వీటికి తోడు ముఖం మీద చోటు చేసుకునే చిరునవ్వులు. ఇవి ఆయన చెప్పే ఉపన్యాసాన్ని వినేందుకు శ్రోతల్ని సంసిద్ధుల్ని చేసేవి. సమయం సందర్భానికి ఏదో తోచింది చెప్పడం మైనేనికి ఇష్టం వుండేది కాదు. ముందుగా బాగా ఉపన్యాసాన్ని తయారు చేసుకునేవాడు. ఉపన్యాసాలకు కూడా పాఠ్య ప్రణాళికకు ఇచ్చే ప్రాధాన్యత ఇచ్చేవాడు. విషయం క్లిష్టమైనదైతే ఒకే బాణీలో చెప్పుకపోక శ్రోతలను అలరించేందుకు మధ్యలో ఛలోక్తులు విసిరి మరలా తన ఉపన్యాసాన్ని కొనసాగించేవాడు. చెబుతున్న విషయాన్ని బట్టి స్వరంలో హెచ్చుతగ్గులను పలికించేవాడు. అందుకే మైనేని ఎంతసేపు ఉపన్యసించినప్పటికి శ్రోతలు మంత్ర ముగ్ధుల్లా వినేవారు.

రచయిత ఉపన్యసించేటప్పుడు సంక్షిప్తత పాటించడం వల్లనూ, ఉపన్యాసకుడు రాసేటప్పుడు ఎక్కువగా వివరించడం వల్లనూ వైఫల్యం చెందుతారు అనేవాడు మైనేని. ఈ తేడాని గుర్తించి తన రచనలలో ఉపన్యాసాలలో అన్వయించడం వలననే మైనేని రెండింటిలోనూ పరిణతిని సాధించిన సవ్యసాచి కాగలిగాడు.

**ఉద్యమ నిర్మాతగా మైనేని**

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయిన చెన్నుపాటి ఉద్యమాన్ని సెకండరీ రంగానికి విస్తరించే ప్రయత్నంలో వున్నారు. సెకండరీ ఉపాధ్యాయులతో సంబంధాలు పెట్టుకుని కార్యకర్తల అన్వేషణలో వున్నారు. ఆయన సెకండరీ రంగంలో పనిచేస్తున్న మైనేని, టి.అంజిరెడ్డి గార్లతో ఎలిమెంటరీ రంగంలో మంచి కార్యకర్తలుగా ఎదిగిన ఈడ్పుగంటి అప్పారావు, వై.ఎల్.నారాయణ, యం.రాయన్న, వి.విశ్వనాథం గార్లను పరిచేయం చేసి ఆ ప్రాంతంలో ఉపాధ్యాయ సమస్యలపై సమన్వయంతో పనిచేయవలసిందిగా సలహా ఇచ్చారు.

మైనేని ఏ పాఠశాలలో పనిచేసినప్పటికి ఆ పాఠశాలలోని ఉపాధ్యాయులతోనే గాక ఆ పరిసరాలలో పనిచేసే ఉపాధ్యాయులతో కలిసిమెలసి పోయేవారు. వారిలో దాగివున్న పలు రకాల ప్రతిభను ఇట్టే పట్టేసేవాడు. ఆటలు పాటలు ఉద్యమ కార్యక్రమాలు అన్నింటిలో అందరినీ భాగస్వాములను చేసేవారు. ఆయన చుట్టూ ఉపాధ్యాయులు మూగేవారు. అప్పుడు తరచుగా చేసిన బదిలీల కారణంగా మైనేని రేపల్లె నుండి నాగార్జున సాగర్ వరకు గల వివిధ పాఠశాలల్లో పనిచేసారు. యాజ మాన్యం మైనేనిని ఏ కారణాలతో బదిలీలు చేసినప్పటికి అవి ఉపాధ్యాయులతో విస్తృతంగా సంబంధాలు పెట్టుకొనడానికి, వారి నుండి ఉద్యమ నిర్మాణానికి తోడ్పడే మంచి కార్యకర్తలను ఎంపిక చేసుకొనడానికి తోడ్పడ్డాయి. మైనేని పరిచయాలను, సంబంధాలను ఉద్యమ విస్తరణకు పటిష్టతకు సమర్థవంతంగా వినియోగించారు. ఆయన ఉద్యమపరంగా రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన తరువాత వివిధ జిల్లాల ఉపాధ్యాయులతో, కార్యకర్తలతో అలాంటి సంబంధాలను పెంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ నిర్మాణానికి ఎనలేని కృషి చేసాడు.

నిజామాబాద్ జిల్లాలో ఉద్యమ తరగతులు జరపాలనుకున్నది రాష్ట్ర సంఘం. తగు వనరులు సేకరించి తరగతులు నిర్వహించగల మనే విశ్వాసం జిల్లా కార్యకర్తలకు లేదు. మైనేని నిజామాబాద్‌లో మకాంవేసి కార్యకర్తలను వెంటబెట్టుకుని, తిప్పి వారిలో విశ్వాసం పెంచి తరగతులు జయప్రదంగా నడపడమే కాదు, కొంత డబ్బు మిగిల్చి జిల్లా శాఖకు ఇచ్చి వచ్చారు. ఒక్క నిజామాబాద్ మాత్రమే కాదు, మేనేని రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా అదే పరిస్థితి.

**కార్యకర్తలతో సాన్నిహిత్యం**

వివిధ క్యాంపెయిన్ల సందర్భంగా టూర్ చేసేటప్పుడు మైనేని కార్యకర్తల ఇళ్లకు వెళ్లేవాడు. కార్యకర్తలతోనే గాక ఇంటిలోని అందరితో కలుపుగోలుగా మాట్లాడే వారు. పిల్లలను దగ్గరికి పిలిచి కబుర్లు చెప్పేవాడు. చనువుగా వారు చెప్పే కబుర్లు వినేవాడు. అందుకే ఆయన ఇంటికి వస్తే అత్యంత ఆత్మీయుడు వచ్చినట్లుగా కుటుంబ సభ్యులంతా సంతోషించేవారు. ఆయన మరలా మరలా వస్తుండాలని ఆకాక్షించేవారు.

**సూత్రబద్ధ వైఖరి**

గతంలో సెకండరీ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమైక్య వేదిక ఏపిటియు జిల్లా ఆఫీసు బేరర్స్‌ని సభ్యులందరూ ఎన్నుకునే పద్ధతి ఉండేది. నాయకత్వం కోసం ఆరాటపడే పెత్తందారీ స్వభావంగల కొందరు ఓటర్లను లారీలతో చేరవేయడం కూడా జరిగేది. ఈ పద్ధతిని వ్యతిరేకించిన అభ్యుదయ వాదులు గుంటూరు జిల్లా ఏపిటియు అధ్యక్ష, ప్రధానకార్యదర్శి స్థానాలకు మైనేని వెంకటరత్నం, టి.జి. సంజీవ రావు గార్లను ప్రతిపాదిస్తూ ప్యానల్ ప్రవేశ పెట్టారు. విజయావకాశాలు అంతగా లేవని గ్రహించిన కొందరు కార్యకర్తలు ఈ ప్యానల్ ఉపసంహరించుకుని మన భావాలతో ఏకీభవించే వారికి మద్దతు ఇద్దామన్నారు. మైనేని ససేమిరా వల్లకాదన్నారు. అవకాశవాదులతో రాజీపడడం మంచిదికాదని, కొన్ని విలువల కొరకు పోటీపడుతున్నాం గాని, గెలుపు ఓటములు ప్రధానం కాదని హితవు చెప్పారు. మైనేని చెప్పింది ఎంత వాస్తవమో చరిత్ర ఋజువు చేసింది. సూత్రబద్ధంగా కొన్ని విలువల కొరకు నిలబడే వేదికగా యుటియఫ్ ఆవిర్భవించడం, అది రాష్ట్రంలోనే అత్యంత పెద్ద సంఘంగా ఎదగడం తరువాతి పరిణామాలు.

**విమర్శ, ఆత్మ విమర్శ**

తన సహచరుల కార్యకర్తల లోపాలను ఎత్తి చూపవలసిన సందర్భాలలో మైనేని 'కాస్త... కొంచెం.... మీరు ఆలోచించండి' - లాంటి సున్నిత పదజాలాన్ని ఉపయోగించేవారు. "కార్యకర్త పొరపాటున అర్థం చేసుకుని సవరించుకొనడానికి మందలింపు సున్నితంగా వుండాలిగాని కటువుగా వుండకూడదు. పరుష పదజాలం ఉపయోగిస్తే కార్యకర్త తన అహం దెబ్బతిన్నట్లుగా భావించి తన తప్పును కప్పిపుచ్చు కునేందుకు ప్రతి విమర్శకు పూనుకొంటాడు తప్ప ఆత్మ విమర్శ చేసుకొనడు" అంటారు మైనేని. అందువలననే ఆయన విమర్శలను కార్యకర్తలు సహృదయతతో స్వీకరించి లోపాలను సవరించుకునేవారు. మైనేని విమర్శలను సహృదయతతో ఆహ్వానించేవాడు. ఆత్మ విమర్శ చేసుకునేవాడు లోపాలను పొరపాట్లను అంగీకరించేందుకు ఆయనకు అహం అడ్డు వచ్చేది కాదు. అందుకే పొరపాట్లను లోపాలను ఎవరు ఎత్తిచూపినా సవరించుకునేవాడు.

**నమ్రత ఔన్నత్యం**

రాజమండ్రి మొదటి మహాసభల సందర్భంగా జెండా వందనం జరుగుతున్నది. మైనేని జెండా గేయం వ్రాసి, ట్యూన్ చేయించి పాడించారు. అదే సందర్భంలో కడలి గంగిశెట్టి ఒక గేయం వ్రాసి పాడారు. రెండింటిలో దేనిని అధికార గేయం చేయాలనే చర్చ సబ్ కమిటీలో వచ్చింది. గంగిశెట్టి రాసిన గేయమే అన్ని విధాల మిన్నగా వుందని, దానిని అధికార గేయంగా నిర్ణయించాలని మైనేని ప్రతిపాదించారు. ఇతరుల ఔన్నత్యాన్ని గుర్తించడంలో మైనేనికి ఎప్పుడూ అహం అడ్డువచ్చేది కాదు.

**ఎన్నికల రంగంలో మైనేని**

1968 ఎమ్మెల్సీ ఎన్నికలలో చెన్నుపాటి అనారోగ్య కారణంగా తిరగలేని పరిస్థితులలో వుండగా తెనాలి రేపల్లె తాలూకాలలో ప్రచార బాధ్యత మైనేని వహించారు. రేపల్లె తాలూకా టూర్‌లో కారు ప్రమాదం కారణంగా మైనేని నుదురుపై బలమైన దెబ్బ తగిలింది. దానిని లెక్కచేయక ఆ రోజు మిగిలిన అన్ని స్కూళ్ళలో ప్రచారం పూర్తి చేసుకుని రేపల్లె తిరిగి వచ్చిన తరువాతనే వైద్యం చేయించుకున్నారు.

1972లో తూర్పు రాయలసీమ ఎన్నికల సందర్భంగా మైనేని చిత్తూరు వెళ్లారు. అక్కడ పరిచయస్తులు లేరు. వారం రోజులలో అక్కడ ముఖ్యులతో పరిచయాలు ఏర్పరచుకుని కార్యకర్తలకు తాలూకాల వారీగా పని విభజన చేసి, మొత్తం జిల్లా ఎన్నికల ప్రచార పర్యవేక్షణ బాధ్యతలు స్వీకరించి మాధవరావు విజయానికి ప్రధాన కారకులయ్యారు.

1978లో తూర్పు తెలంగాణా ఎన్నికల సందర్భంగా మైనేని నిజామాబాద్ జిల్లా ప్రచార బాధ్యతలు స్వీకరించారు. యుటియఫ్ రెండు, మూడు సమితులకు మాత్రమే పరిమితమైయున్న ఆ జిల్లాలో మైనేని కృషి ఫలితంగా మన అభ్యర్థి గణనీయమైన సంఖ్యలో ఓట్లను పొందగలిగారు. అలాగే తూర్పు తెలంగాణా నియోజక వర్గంలో సి.రామయ్య అభ్యర్థిత్వానికి అనుకూలంగా వరంగల్ జిల్లా బాధ్యతలు చేపట్టి విశేషమైన కృషి చేసారు.

1982 తూర్పు రాయలసీమ ఎన్నికలలో ప్రణాళికాబద్ధంగా ఎన్నికల వ్యూహం ఎత్తుగడలు రూపొందించి ప్రచార కార్యక్రమాన్ని పర్యవేక్షించి రామిరెడ్డి గారి విజయానికి కృషి చేసారు.

**సంస్కరణ వివాహాలు - మైనేని**

పుట్టి పెరిగిన వాతావరణం, తాను అభివృద్ధి చేసుకున్న సంస్కారం రీత్యాను మైనేని హేతువాది. అందువలన వివాహ సందర్భంగా ఒక చోటికి చేరిన బంధు మిత్రులకు, కొన్ని సందర్భాలలో వల్లించే పురోహితునికి కూడా అర్థంగాని భాషలో జరిగే పెళ్లితంతు మైనేనికి నచ్చేది కాదు. అక్కడికి చేరిన అందరికి అర్థమయ్యేలా వివాహం జరిపించడం ఆయన కోరేవాడు. అలాంటి సంస్కరణ వివాహాలను ప్రోత్సహిం చేవాడు. సంస్కరణ వివాహాలు చేసుకొనదలచినవారు మైనేనిని ఆచార్యత్వం వహించ వలసిందిగా కోరేవారు. తరచుగా ఇలాంటి పనిమీద తాను వెళ్లవలసి వస్తుంది గనుక అచ్చువేసిన ప్రమాణపత్రాలు తన డెస్క్‌లో సిద్ధంగా వుంచుకునేవాడు. వధూ వరులచేత ప్రమాణ పత్రాలు చదివించి చాలా సంక్షిప్తంగా ప్రసంగించడం మైనేని ప్రత్యేకత. అలాంటి వివాహాలు వందలాది మైనేని చేయించారు.

**ఇతర ప్రజా సంఘాలతో సంబంధాలు**

సాంస్కృతిక కళారూపాలపట్ల మైనేనికి అమితమైన ఆసక్తి. ఇతర నాయకులు సమావేశాలకు ఉపన్యాసాలకు పరిమితమైనప్పటికి

మైనేని సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయిందాక సభావేదిక నుండి కదిలేవారు కాదు. ప్రజానాట్య మండలి కార్యక్రమాలు ఎక్కడ జరిగినా మైనేని ప్రత్యక్షమయ్యేవారు. మైనేని ప్రేక్షక పాత్ర వహించడంగాక వారికి సహాయ సహకారాలందించేవారు. విద్యార్థి, యువజన మహిళా సంఘాల కార్యకర్తలతో వారికి సన్నిహిత సంబంధాలు వుండేవి. ఆయా సంఘాల సమస్యలపై వారితో చర్చించేవారు. కరపత్రాలు, పత్రికల రూపకల్పనలో సహకరించడమే గాక కవితలు కధానికలు రాసిచ్చేవారు. యుటియఫ్ పాటల కేసెట్స్ రూపకల్పనలో కేవలం పాటలను ఎంపికచేయడానికి పరిమితంగాక వాటి ట్యూనింగ్, రిహార్సల్స్, రికార్డింగ్ – అన్నీ దగ్గరుండి తగు సూచన లిస్తూ చేయించారు.

**ఉద్యమ బాధ్యతలలో తుది ఘడియలు**

1990 జనవరి 7,8,9 తేదీలలో గుంటూరులో పండితులకు ప్రమోషన్ స్కేలు ఇప్పించేందుకు క్లాసులు తీసుకున్నారు. అంతకుముందు వారం రోజులు ఆ పరీక్షకు సంబంధించిన నోట్సు రాస్తూ అచ్చువేయిస్తూ నిర్విరామంగా పనిచేసారు. 11వ తేదీ జనవిజ్ఞాన వేదిక పత్రిక ప్రారంభించేందుకు నెల్లూరులో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసింది. 10వ తేదీ విజయవాడ నుండి నెల్లూరు వెళ్లారు. 11 ఉదయం నుండి సాయంత్రం వరకు సమావేశంలో పాల్గొన్నారు. రాత్రికి తిరుగు ప్రయాణం. సహచరులు ఎంత వారించినా పనులున్నాయని ప్రయాణం మానుకోలేదు. 10 రోజులుగా అలసిపోయిన శరీరం రైలులోనే గుండెపోటుకి గురైంది. దేవేందర్, మధుసూదనరావు లాంటి సహచరులు మధ్యలో దించి ఒంగోలు బెతూన్ ఆస్పత్రిలో చేర్చారు. పరిస్థితి విషమిస్తుండగా ఆయనను బ్రతికించుకునే ప్రయత్నంలో అంబులెన్స్‌లో గుంటూరుకి తరలించారు. 12.01.990న దారిలో మధ్యాహ్నం 3 గంటలకు మైనేని తుది శ్వాస విడిచారు. భౌతికాయం విజయవాడకు చేర్చబడింది.

అలుపెరుగని పోరాటం తుదికంటా సాగించిన మైనేని ఎంచుకున్న ఆశయాలు గొప్పవి. పెంచుకున్న భావాలు దొడ్డవి. తీసుకున్న కాన్వాసు పెద్దది. రంగులు కుంచెలు సిద్ధం చేసుకున్నారు. చిత్తరువు పూర్తి చేయకుండానే సుందర స్వప్నాలను కంటూ సురుచిర లోకాలకు వెళ్లిపోయాడు మైనేని.

మైనేని మరణించాడనే దారుణమైన వార్తను రేడియోలు, టి.వి.లు ప్రముఖంగా ప్రకటించాయి. వార్త విని పలువురు దిగ్భ్రాంతి చెందారు. నిశ్చేష్టులయ్యారు. నమ్మలేక నిర్ధారణ చేసుకున్నారు. చేదు నిజాన్ని నమ్మక తప్పలేదు. శోకతప్త హృదయాలతో విజయవాడ చేరుకున్నారు. ఉపాధ్యాయ బంధు, ప్రియతమ నాయకుడు మైనేని భౌతికాయాన్ని కడసారి కాంచి అశ్రుతర్పణ గావించారు.

అవినీతి అక్రమాలపై అవిశ్రాంత పోరాటానికి విజ్ఞానం, వికాసం సామాజిక స్పృహల వ్యాప్తికి కలాన్ని గళాన్ని, తన సర్వస్వాన్ని అర్పించిన మైనేని ధన్యజీవి.


## అందలమెవరికో...

మే 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో ఓటర్ల చైతన్యం వెల్లివిరియడమే కాకుండా పోలింగ్‌లో గత రికార్డులను బ్రేక్ చేసింది. 2019లో 79.77% శాతం ఓటింగ్ నమోదు కాగా, ఈ 2024 మే 13వ తేదీన జరిగిన శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో 81.86% శాతం నమోదైంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈ.వి.యం) ద్వారా 80.66% శాతం, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2% ఓటింగ్ నమోదు అయినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి దర్శి నియోజక వర్గంలో అత్యధికంగా 90.91%, అత్యల్పంగా తిరుపతి నియోజక వర్గంలో 63.32% శాతం; లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఒంగోలు నియోజకవర్గంలో అత్యధికంగా 87.06%; అత్యల్పంగా విశాఖపట్నంలో 71.11% శాతం నమోదైంది. మొత్తంగా చూస్తే గత ఎన్నికలలో నమోదు అయిన ఓటింగ్ కంటే, ఈ పర్యాయం 2.09% అధికంగా ఓట్లు పోల్ అయ్యాయి. ఇదే సందర్భంలో గతకంటే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కూడా పెరగడం విశేషం. దాదాపు 4లక్షల 33వేలమంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు సమాచారం. ఇతర రాష్ట్రాలలో, దేశాలలో నివాసమున్న ప్రవాసులు కూడా రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో ఓటు వేయడానికి పెద్దఎత్తున తరలిరావడం మరో విశేషం. సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత కూడా వందలాదిమంది ఓటర్లు అర్ధరాత్రి వరకు క్యూలలో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా చూస్తే మహిళలు, యువత అత్యధికంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు.

పెరిగిన ఓటింగ్ శాతం ప్రజాస్వామ్య వ్యవస్థకు శుభ పరిణామం. ప్రధాన రాజకీయ పార్టీలు తామే గెలుస్తామని ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పెరిగిన ఓట్లు ఎదుటి పక్షానికి లాభిస్తుందేమోనని కూడా ఆందోళన చెందుతున్నారు. గెలవలేమో అనుకునే వారు తమకు వ్యతిరేకంగా ఓటు వేసారంటూ సామాన్య ప్రజలపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. ఒకరితో ఒకరు కొట్లాటలకు దిగుతూ ప్రజలలో భయభ్రాంతులు సృష్టిస్తున్నారు. లెక్కింపు పూర్తి అయి కొత్త ప్రభుత్వం ఏర్పడితే గాని అల్లర్లు అగేటట్లు లేవు.

దీంతో ప్రజలు కూడా ఎన్నికల ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. లోక్‌సభ స్థానాలకు మొత్తం 7 దశలలో ఎన్నికలు జరుగుతూ ఉండడంతో చివరి దశ పోలింగ్ వరకు ఓట్ల లెక్కింపు జరిపే అవకాశం లేదు. జూన్ 4వ తేదీ తర్వాత మాత్రమే ఓట్ల లెక్కింపు జరుగుతుంది. కాబట్టి జూన్ 4 ఫలితాలు విడుదలతో ఈ ఉత్కంఠ పోరుకు తెరపడనుంది. ఈ పెరిగిన ఓటింగ్ ఎవరిని గెలిపిస్తుందో... మరెవరిని ఓడిస్తుందో.... అంతిమంగా అధికారంలో ఎవరిని కూర్చోపెడుతుందో చూడాలి మరి...

## పుస్తక సమీక్ష




గుజరాత్ రాష్ట్రానికి చెందిన మహోపాధ్యాయుడు గిజూభాయి బధేకా వ్రాసిన రచనలలో మేటిదైన పగటికల ఎప్పటికి పిల్లలు, పెద్దలు, తల్లి తండ్రులు, ముఖ్యంగా ఉపాధ్యాయులు చదువ వలసిన అద్భుతమైన పుస్తకం.

సాధారణంగా పగటికల అంటే ఎప్పటికి నెరవేరనిది అనే నానుడి ఉంది, రచయిత ఈ పేరును వ్యంగ్యంగా ఇతరులు తన ఆశయాలను, ఆదర్శాలను హేళన చేస్తున్నట్టుగా పెట్టడం జరిగింది కానీ నిజానికి ఇది అయన విద్యావేత్తలకు, విద్యాధికారులకు, ఉపాధ్యాయులకు విసిరిన ఛాలెంజ్. దీనిని అంగీకరించి అయన ఆలోచనలను ఆచరణలో పెట్టి జయప్రదం కావటం, మేధో వికాసం కల్గిన కొత్త తరం విద్యార్థులను తయారుచేయటమే కర్తవ్యంగా భావించవచ్చు.

కథను ఒక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా లక్ష్మిశంకర్ అడుగుపెట్టడంతో మొదలుపెట్టారు రచయిత. నాలుగవ తరగతి ఉపాధ్యాయుడిగా సిలబస్ అంతా చూసి మార్పులు చేర్పులు చేసే అవకాశం ఉందని ఆలోచించు కుంటాడు. తాను తరగతి గదిని ఒక ప్రయోగశాల లాగా మార్చుకుంటానని అందుకు అనుమతించాలని ప్రధానోపాధ్యాయుల వారిని అడుగుతాడు. వార్షిక పరీక్షలలో పిల్లలు సాధించే ఫలితాలను బట్టే మీ విద్యా బోధన అంచనా వేయబడుతుంది అంటూ ప్రయోగాలు చేయటానికి ప్రధానోపాధ్యాయుల వారు అనుమతి ఇవ్వటం లక్ష్మి శంకర్‌కు గారికి తొలిమెట్టు.


ఎం.జోగిరాజు
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

తొలిరోజు పిల్లలతో ప్రశాంతత ఆట ఆడుకుందాం అంటూ వారికి ధ్యానం మీదకి మనసు మళ్లేలా చేసిన ప్రయత్నం వృధా అవుతుంది. పిల్లలు అల్లరి చేయటంతో వాళ్ళందరిని ఇంటికి పంపి ప్రధానోపాధ్యాయులచే చీవాట్లు తింటాడు. ఆదిలోనే ఇలా తన ప్రయోగం బెడిసి కొట్టినా ఓర్పుతో ముందుకు సాగాలి అని తనకు తానే ధైర్యం చెప్పుకుంటాడు. మరుసటి రోజు పిల్లలు బడికి వచ్చి ఈరోజు కూడా సెలవిచ్చేయండి సార్ అంటూ అల్లరి చేయగా మీకు మంచి కథ చెప్తాను వినండి అంటూ కథలలోకి దించే ప్రయత్నం చేస్తాడు. మాకు సెలవులు వద్దు కథలే కావాలిఅని పిల్లలతో అనిపిస్తాడు. మరుసటి రోజు పిల్లల వ్యక్తి గత పరిశుభ్రత కోసం గోళ్లు కత్తిరించుకోవాలని, ఉతికిన చొక్కాలు ధరించాలని, బొత్తాలు అన్ని సరిచేసుకోవాలని చెప్తాడు. మాస్టారికి నిరాశ ఎదురవుతుంది.తల్లి తండ్రులు పట్టించుకోకపోగా మీ మాస్టారికి పని పాట ఏమి లేవా అన్న ప్రతిస్పందనలు చూసి తల తిరిగి పోతుంది. తదుపరి ప్రయత్నంగా పిల్లల్ని ఆటల్లోకి దించి విజయం సాధిద్దాం అనుకుంటే పిల్లలు కొట్టుకుని రక్తపాతం సృష్టిస్తారు. ఇంకేముంది తల్లి తండ్రులు బడి మీదకి యుద్ధం ప్రకటిస్తారు. తోటి ఉపాధ్యాయులు తిక్క కుదిరింది అనుకోవటం మూర్ఖుడు అనే బిరుదులు ఇవ్వటం చక చకా జరిగిపోతాయి. ఓ మంచి పనికి ఇలాంటి అవాంతరాలెన్నో వస్తూనే వుంటాయి. వాటిని చూచి భయపడి పోరాదు. పిల్లలకు ఆటల నియమాలు, మాటిమాటికీ చెబుతూనే వుండాలి. వారి చేత ఆటలు ఆడిస్తూనే వుండాలి. నిజానికి ఆటలే నిజమైన చదువు అవుతాయి'. అనుకుని అలోచించి. తల్లిదండ్రుల సమావేశం ఒకటి ఏర్పాటు చేసి అందులో వారి బాధ్యతలను కూడా చెబితే బాగుటుందని అనుకుంటాడు. తమ పిల్లలను శుభ్రంగా వుంచుకోవాలని, వారికి క్రమశిక్షణను అలవరచాలని, అందుకు తల్లిదండ్రుల సహకారం కూడా అత్యంత అవసరమని మనవి చేయాలనుకుంటాడు. తర్వాత పిల్లల్ని ధ్యానం, కథలు, ఆటలు, చిత్రలేఖనం, కృత్యా ధార పద్ధతులలో బోధన, నాటికలు, చెట్లెక్కడం, చీపురుతో వ్యాయామం, వ్యాకరణ బోధన, ఆటపాటల ద్వారా పెద్ద పెద్ద విషయాల అవగాహన, చరిత్ర ను, భూగోళా న్ని వివరించటం, డిక్టేషన్, మ్యాప్ పాయింటింగ్,తదితర విషయాలు సులువుగా తనదైన రీతిలో బోధించటం ద్వారా సఫలం అయ్యే తీరు ఆకట్టుకుంటుంది.

ఈలోపు పాఠశాల వార్షికోత్సవ వేడుకలు వస్తాయి. వాటికి పిల్లల్ని ప్రిపేర్ చేయమని ప్రధానోపాధ్యాయుల వారు చెబితే అందుకు నేను వ్యతిరేకం అని చెప్పి విద్యాశాఖాధికారి దగ్గరికి వెళ్లి మినహాయింపు తెచ్చు కుంటారు.పిల్లల్ని తరగతి పుస్తకాలకోసం డబ్బులు తెమ్మని వారిచ్చిన డబ్బులతో రకరకాల రంగుల చదువుకునే పుస్తకాలు కొని లైబ్రరీ ఏర్పాటు చేయటం మంచి మార్పుకు సంకేతం.తదుపరి వార్షికోత్సవ వేడుకలకు మినహాయింపు తెచ్చుకున్న మాస్టారి తరగతిని పరిశీలించ వచ్చిన విద్యా డైరెక్టర్ గారికి నాలుగో తరగతికి ఆహ్వానం పలుకుతారు మాస్టారు. లక్ష్మి శంకర్ డైరెక్టర్ గారిని తరగతి గదిలోకి ఆహ్వానించి తెర వెనుకకు వెళ్ళిపోతారు. పిల్లలు "దేశమును ప్రేమించుమన్నా "అనే దేశభక్తి గీతంతో ప్రారంభించి గవర్నమెంట్ ఆఫీస్, వృద్ధురాలు, కుందేలు, మున్నగు నాటికలు వేసి చూపిస్తారు.

ఎటువంటి ప్రాంప్టింగు లేకుండా పిల్లలు అలా పాత్రల్లో లీనమై నటించడం కంటే జీవించటం డైరెక్టర్ గారిని ఆకట్టుకుంటుంది. చివరికి డైరెక్టర్ గారు పదివేల రూపాయలు పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు బహుమానం ప్రకటించటం ఎన్నో మార్పులు తెచ్చే ప్రయత్నం చేస్తున్న లక్ష్మి శంకర్‌ని అందరి తరపున అభినందించటం కొసమెరుపు.

సులభమైన భాషలో యథార్థ విద్యాపరిస్థితులను విశ్లేషించడంలో గిజూభాయికి సాటి ఎవరూ లేరు. ఆయన ఉపాధ్యాయుల పరిమితులను, ఇబ్బందులను కూడా బాగా అర్థం చేసుకున్న వారు. ఉపాధ్యాయులను బంధించి వుంచిన ఈ వ్యవస్థ క్రూరత్వం కూడా ఆయనకు తెలియనిది కాదు. స్కూలు అనే ఎడారిలో పిల్లలు పడే బాధలు ఆయన చూడలేక పోయారు. వారి బాధల నివారణకే ఆయన విద్యారంగంలో కొత్త కొత్త ప్రయోగాలు ఆవిష్కరించారు, వాటిని రచనల రూపంలో ఒక స్రవంతిగా ప్రవహింపజేశారు.ప్రతీ ఒక్కరూ తప్పక చదువవలసిన అమూల్యమైన పుస్తకం **గిజూ భాయి 'పగటికల'**

# హాలిడే అసైన్‌మెంట్

మరొక నెల రోజుల్లో పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులు ముగియనున్నాయి. జూన్ 12 నుండి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. మనదేశంలో ప్రత్యేకించి దక్షిణ భారతంలోని రాష్ట్రాలలో విద్యా సంవత్సరం ముగిసిన ఏప్రిల్ చివరి వారం నుండి జూన్ రెండవ వారం వరకు కొంచెం అటు ఇటుగా వేసవి సెలవులు ప్రకటిస్తారు. ఆ సందర్భంగా దాదాపు రెండు మాసాలపాటు ఉండే సెలవుల్లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఏమేమి పనులు చేయాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు సహజంగానే మార్గనిర్దేశం చేస్తారు. మన రాష్ట్రంలో గత కొంతకాలం వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వేసవి సెలవుల్లో చేయవలసిన కార్యక్రమాలు ఏవి ప్రభుత్వం నిర్దేశించేది కాదు. ప్రవేటు యాజమాన్యాలు మాత్రం 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తూ ఉంటాయి. దీనిపై అనేక వివాదాలు కూడా వున్నాయి. ఇటీవలి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వేసవి సెలవుల్లో ఏమి చేయాలనే దానిపై రకరకాల కార్యక్రమాలు రూపొందిస్తూ ఉంది.

వివరాల్లోకి వెళితే విద్యా సంవత్సరం ముగిసే ముందు విద్యార్థుల ఆసక్తులు నైపుణ్యాలను సుసంపన్నం చేస్తూ ఉత్సాహం నింపే విధంగా వేసవి సెలవులను ఉపయోగించుకునేందుకు "ఫన్ ఆన్ వెకేషన్ 2024" మరియు "వి లవ్ రీడింగ్" పేరుతో వేసవి సెలవుల్లోనూ ఉపాధ్యాయులు విద్యావిషయక అంశాలను ఆన్‌లైన్‌లో బోధించాలని మన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



కె.సురేష్‌కుమార్
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

**ఆ ఉత్తర్వులలో సూచనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి..**

- తరగతి ఉపాధ్యాయులు విద్యార్థుల మరియు వారి తల్లిదండ్రుల వాట్సాప్ గ్రూప్స్ క్రియేట్ చేయాలి.
- విద్యార్థులు వేసవిలో ఒక నోట్‌బుక్‌ను నిర్వహించి తాము చేసిన కార్యక్రమాలు అందులో రాయమని సూచించాలి.
- ఉపాధ్యాయుడు తన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అందుబాటు ఉండి వారి కార్యక్రమాలు పర్యవేక్షించాలి.
- విద్యార్థుల యాక్టివిటీస్‌ను ఉపాధ్యాయులు పిక్చర్స్, వీడియోల రూపంలో సేకరించి వాట్సాప్ గ్రూప్ ద్వారా నివేదించాలి.
- విద్యార్థులు వేసవి సెలువులలో చేసిన యాక్టివిటీస్ ను వేసవి సెలవుల అనంతరం పాఠశాలలో ప్రదర్శించాలి.
- వేసవి సెలవుల్లో విద్యార్థులను కథల పుస్తకాలను చదవమని ప్రోత్సహించాలి.
- విద్యార్థుల ఎకడమిక్ మరియు వ్యక్తిగత అభివృద్ధికి అవసరమయ్యే ఆన్‌లైన్ తరగతులు, వెబినార్స్, వర్క్‌షాప్స్ ఉపాధ్యాయుడు వేసవి సెలవుల్లో నిర్వహించాలి.
- విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచన పెంపొందించే ప్రాజెక్టులను విద్యార్థులకు సెలవుల్లో ఇవ్వాలి.





- విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వేసవిలో అందుబాటులో ఉంటూ వారినుండి ఫీడ్‌బ్యాక్ సేకరించాలి.

ఉత్తర్వులు ఇచ్చిందే తడవుగా విద్యాశాఖ అధికారులు ఎంఇఓ, డిఇఓలు ఉపాధ్యాయులను పరుగులు పెట్టించారు. ఒకవైపు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ క్లాసులు జరుగుతున్నా విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్‌లు క్రియేట్ చేసారా? లేదా? అంటూ ఒత్తిడి తెచ్చారు. మరోవైపు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు జరిగే వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు తరగతులను నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. మొత్తానికి ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమం ఇటు ఉపాధ్యాయులకు... అటూ విద్యార్థులకు ఒక శిక్షగా మారిపోయింది.

మన రాష్ట్ర ప్రభుత్వం తీరు ఇలా వుంటే మన ప్రక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్రం తీరు మరోలా వుంది. తమిళనాడు రాష్ట్రంలో కూడా అక్కడి పాఠశాలలు వేసవి సెలవుల్లో విద్యార్థులు ఏమి చేయాలనే దానిపై కార్యక్రమాలు ఇచ్చాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులు తల్లిదండ్రులు, ఇరుగుపొరుగులు, బంధువులతో ప్రేమ, అప్యాయతలు పంచుకోవాలని; తలిదండ్రుల కష్టం, శ్రమ విలువ తెలుసుకోవాలని ఆ కార్యక్రమాలు రూపొందించడం గమనార్హం.

ఆ కార్యక్రమాలు చాలా ఆలోచనాత్మకంగా రూపొందించబడ్డవి. వాటిని చదివితే మనం అసలు ఎక్కడికి వచ్చామో, మన పిల్లలకు ఏమి ఇస్తున్నామో అర్థమవుతుంది. ఇచ్చిన వర్క్ పిల్లల కోసం కాకుండా వారి తల్లిదండ్రుల కోసం కావడం గమనార్హం.

**చెన్నైలోని ఓ స్కూల్ తన పిల్లలకు ఇచ్చిన హాలిడే అసైన్మెంట్ ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అవుతోంది.**
***ఆ ఎసైన్‌మెంట్‌లో వారు పేరెంట్స్‌కి ఈ క్రింది విధంగా తెలిపారు....***

మేము గత 10 నెలలుగా మీ పిల్లల సంరక్షణను ఆనందించాము. వారు పాఠశాలకు రావడాన్ని ఇష్టపడతారని మీరు గమనించాలి. తరువాతి రెండు నెలలు వారి సహజ రక్షకునితో గడుపుతారు. ఈ వేసవి సమయం వారికి ఉపయోగకరంగా మరియు సంతోషంగా ఉండేలా మేము మీకు కొన్ని చిట్కాలను అందిస్తున్నాము. వాటిని అమలు చేయగలరా?

- మీ పిల్లలతో కనీసం రెండు సార్లు భోజనం చేయండి. రైతుల ప్రాముఖ్యత, వారి కృషి గురించి చెప్పండి. మరియు వారి ఆహారాన్ని వృథా చేయవద్దని చెప్పండి. తిన్న తర్వాత వారి ప్లేట్లను వారి స్వంతంగా కడగనివ్వండి. ఇలాంటి పనుల ద్వారా పిల్లలకు శ్రమ విలువ అర్థమవుతుంది.
- వారు మీతో వంట చేయడంలో మీకు సహాయం చేయనివ్వండి. వారికి కూరగాయలు లేదా సలాడ్ సిద్ధం చేయనివ్వండి.
- ముగ్గురు పొరుగువారి ఇళ్లకు వెళ్లండి. వారి గురించి మరింత తెలుసుకోండి మరియు సన్నిహితంగా ఉండండి.
- తాతయ్యల ఇంటికి వెళ్లి పిల్లలతో కలిసిపోనివ్వండి. మీ పిల్లలకు వారి ప్రేమ మరియు భావోద్వేగ మద్దతు చాలా ముఖ్యం. వారితో చిత్రాలు తీయండి. వారిని మీ పని ప్రదేశానికి తీసుకెళ్లండి, తద్వారా మీరు కుటుంబం కోసం ఎంత కష్టపడుతున్నారో వారికి అర్థం అవుతుంది.
- ఏ స్థానిక పండుగ లేదా స్థానిక మార్కెట్ను మిస్ చేయవద్దు.
- కిచెన్ గార్డెన్ని రూపొందించడానికి విత్తనాలు విత్తడానికి మీ పిల్లలను ప్రేరేపించండి. మీ పిల్లల అభివృద్ధికి చెట్లు మరియు మొక్కల గురించి తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం.
- మీ బాల్యం మరియు మీ కుటుంబ చరిత్ర గురించి పిల్లలకు చెప్పండి.



- మీ పిల్లలను బయటకు వెళ్లి ఆడనివ్వండి, వారు గాయపడనివ్వండి, మురికిగా ఉండనివ్వండి. అప్పుడప్పుడు పడిపోవడం మరియు నొప్పిని భరించడం వారికి మంచిది. సోఫా కుషన్ల వంటి సౌకర్యవంతమైన జీవితం మీ పిల్లలను సోమరిగా చేస్తుంది.
- కుక్క పిల్లి, పక్షి లేదా చేప వంటి ఏదైనా పెంపుడు జంతువును వారితో ఉంచుకోనివ్వండి.
- వారి కోసం కొన్ని జానపద పాటలను ప్లే చేయండి.
- మీ పిల్లల కోసం రంగురంగుల చిత్రాలతో కూడిన కొన్ని కథల పుస్తకాలను తీసుకురండి.
- మీ పిల్లలను టీవీ, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు మరియు ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు దూరంగా ఉంచండి. వీటన్నింటికీ తన జీవితమంతా వెచ్చించారు.
- వారికి చాక్లెట్లు, జెల్లీలు, క్రీమ్ కేకులు, చిప్స్, ఎరేటెడ్ డ్రింక్స్ మరియు పఫ్స్ వంటి బేకరీ ఉత్పత్తులు మరియు సమోసాల వంటి వేయించిన ఆహారాలు ఇవ్వడం మానుకోండి.
- మీ పిల్లల కళ్లలోకి చూడండి మరియు మీకు ఇంత అద్భుతమైన బహుమతిని ఇచ్చినందుకు దేవునికి ధన్యవాదాలు. రాబోయే కొద్ది సంవత్సరాలలో, వారు కొత్త ఎత్తులో ఉంటారు.
- తల్లిదండ్రులుగా, మీరు మీ పిల్లలకు మీ సమయాన్ని కేటాయించడం చాలా ముఖ్యం.

మీరు తల్లితండ్రులైతే, ఇది చదివిన తర్వాత మీ కళ్ళు తడిగా మారి ఉంటాయి. మరియు మీ కళ్ళు తడిగా ఉంటే, మీ పిల్లలు నిజంగా ఈ విషయాలన్నింటికీ దూరంగా ఉన్నారని కారణం స్పష్టంగా మీకు తెలుస్తుంది.

ఈ అసైన్‌మెంట్‌లో వ్రాసిన ప్రతి పదం మనకు చెబుతుంది, మన చిన్నతనంలో, ఇవన్నీ మన జీవనశైలిలో ఒక భాగమని, దానితో మనం పెరిగామని, కానీ ఈ రోజు మన పిల్లలు వీటన్నింటికీ దూరంగా ఉన్నారని ఆలోచించండి...

# డబ్బుకు స్వేచ్ఛ .... మనిషికి సంకెళ్లు



ఒకనాడు వస్తు మార్పిడి... తరువాత శ్రమను బట్టి వస్తువుకి విలువ... అలా **పోగుబడిన మానవుని శ్రమ డబ్బు రూపం** తీసుకుంది. మానవుని శ్రమ సృష్టించిన ఒకానొక వస్తువు డబ్బు. డబ్బును తన చుట్టూ తిప్పుకోవాల్సిన మనిషినే ఆశ్చర్యంగా డబ్బు కంట్రోల్ చేస్తూ స్వేచ్ఛగా సైర్య విహారం చేస్తున్నది. తనని సృష్టించిన మనిషికి సంకెళ్లు వేసి ఆట బొమ్మగా మార్చివేస్తున్నది. ఉత్పత్తి మిగులు, లాభం, పెట్టుబడి, ద్రవ్యం, ద్రవ్య పెట్టుబడి.. ఇలా రకరకాల రూపాలు తీసుకుని స్వేచ్ఛగా ఎక్కడికి పోవాలంటే అక్కడ పోతుంది. ఒకవేళ ఎక్కడైనా తన స్వేచ్ఛకు ఆటంకాలు కల్పిస్తే కల్పించిన వాళ్ళని భౌతికంగా కబళించడానికి కూడా వెనుకాడదు. ఎవరైనా తన మాట వినరు అనుకుంటే అధికారం నుంచి తొలగిం చేస్తుంది. డబ్బు.. తనకు ఒక 50% లాభం వస్తుందనుకుంటే ఖండంతరాలు దాటిపోతుంది. 100% లాభం వస్తుందనుకుంటే ప్రపంచంలో ఏ మూలకైనా అడ్డు వచ్చిన వాటిని బుల్డోజర్లా తొక్కుకుంటూ వెళ్ళిపో తుంది. 200% లాభం వస్తుందనుకుంటే పెట్టుబడి పెట్టిన తన యజమానిని కూడా చంపేస్తుందని సామాజిక తత్వ శాస్త్రవేత్త కార్లమార్క్స్ చెప్పారు.

### ఆలోచనలు

మనిషిలో ఆలోచనలు రేకెత్తించేది మెదడు. ఇది చుట్టూ ఉన్న వాతావరణానికి, పరిసరాలకు అనుగుణంగా స్పందిస్తుంది. అంటే మన ఆలోచనలను ప్రభావితం చేసేది మెదడు. మెదడును ప్రభావితం చేసేది చుట్టూవున్న పరిస్థితులు... ఇప్పుడు చెప్పండి....మనం చేసే ఆలోచనలు మనవా? చుట్టూ వున్న వ్యవస్థవా? చుట్టూ వున్న పరిసరాలను ప్రశ్నించే తత్వంతో పరిశీలించడం మెదడుకు అలవాటు చేస్తే సమాజ గమనం అవగాహన అవుతుంది.

ఆనాడు చార్వాకులు, నేడు అభ్యుదయవాదులు ఈ కోవకు చెందుతారు... **మెదడు... ఆలోచన... చైతన్యం.. జ్ఞానం ఈ క్రమ పద్ధతిలో సమాచారాన్ని విశ్లేషించుకోవాలి.**

### డబ్బుకు స్వేచ్ఛ...

సరిహద్దులకు సంబంధం లేకుండా ప్రపంచమంతా డబ్బు సంచరించటం అనేది ప్రపంచీకరణ ఆర్థిక సారాంశం. ఈ డబ్బు స్వేచ్ఛగా ఖండాంతరాలకు వలసపోతుంది. నచ్చినచోట ఉంటుంది, లేకుంటే మరొక చోటుకి వెళ్లిపోతుంది. దీనిని నియంత్రిస్తే ప్రభుత్వాన్ని మారుస్తుంది లేదా సంక్షోభంలోకి నెడుతుంది.



**ఎస్.వెంకటేశ్వర్లు**
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

లాటిన్ అమెరికాలోని బ్రెజిల్ దేశపు ఎడారులను ఇలాంటి పెట్టుబడే అమ్మేసింది. ఆ పెట్టుబడి ఇప్పుడు మన దేశంలోకి కూడా వచ్చింది. 1991 నుండి ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలు దీనికి ద్వారం తెరిచాయి.

చూడడానికి మన దేశం ప్రజాస్వామ్య దేశంగానే ఉంటుంది. ప్రజలెనుకున్నవారే పాలకులుగా ఉంటారు. కాని, వారు పెట్టుబడి అనుకూలమైన విధానాల్ని అమలు చేయాల్సిన పరిస్థితి వస్తుంది. చివరకు చెత్తకు కూడా పన్ను చేసే పరిస్థితులు వస్తాయి. అధికార పక్షం, భవిష్యత్తులో అధికారంలోకి రావాలనుకునే ప్రతిపక్షం ఇద్దరూ పెట్టుబడికి లాభం చేకూర్చే విధానాలనే ప్రకటిస్తారు. జాగ్రత్తగా గమనిస్తేగాని మనకు అర్థం కాదు.

భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో రోజుకి 2200 క్యాలరీలు, పట్టణాలలో అయితే 2100 క్యాలరీలు శక్తినిచ్చే ఆహారాన్ని పొందలేని వారందరూ దారిద్రరేఖకు దిగువన ఉన్నట్లు పరిగణిస్తారు. 93-94లో 58% ఉంటే, 2011 నాటికి 68% అయ్యారు. 1982లో 1%మంది చేతుల్లో 6% సంపద మాత్రమే ఉండేది. కానీ 2013-14 వచ్చేసరికి 23 శాతానికి పెరిగిపోయింది ఇప్పుడు 60%పైగా సంపద 1% చేతులలో ఉండి పోయింది.

### ప్రజలకు సంకెళ్లు ...

పెట్టుబడి లాభం కోసం ఉపాధి తగ్గిపోయింది. వేతనాలు తగ్గిపోయాయి. నిరుద్యోగ సైన్యం పెరిగింది. ధరలు పెరిగాయి. భద్రత లేని ఉద్యోగాలు పెరిగాయి.

సోషల్ మీడియా, సెల్ ఫోన్, టివి, సినిమాలు, డాన్సులు ఒక్కటేమిటి అన్నిటిలోకి పెట్టుబడి సాహిత్య భావజాలం చొరబడి పోయింది. పెట్టుబడికి లాభం చేకూర్చే విధానాలే మనకు లాభం చేకూర్చే విధానాలని ప్రజలు నమ్మి విశ్వసించి వాటికి సపోర్ట్ చేసే పరిస్థితుల్ని కల్పించారు.. **మార్కెట్లో వచ్చిన ప్రతి కొత్త వస్తువుని కొను.. వినియోగించు... మరలా కొత్త వస్తువును కొను... వినియోగించు.... ఇలా కొత్త వస్తువులను కొనలేకపోతే బ్రతికి ఉన్నా చనిపోయినట్లే అన్నట్లు మన ఆలోచనలు మార్చివేస్తున్నారు.** నువ్వేం తినాలో, ఏ బట్టలు నీకు నచ్చుతాయో, ఏ సినిమా చూడాలో, ఎక్కడికి విహారయాత్రకి వెళ్ళాలో కూడా పెట్టుబడే నిర్ధారిస్తుంది. వ్యక్తి సుఖం చుట్టూ ఆలోచనలను పెంపొందిస్తుంది. **సమిష్టితత్వం, పోరాటాలు పాచిపోయిన లడ్డు అని చెప్తుంది.** ప్రస్తుతం చాలామందిమి, ఆ మాటకొస్తే ఎక్కువ మందిమి ఇలాగే జారిపోయి ఉన్నాం కదా. ఒకసారి వెనక్కి కెళ్ళి చూసుకోండి.

మెదడుకు చైతన్యాన్ని ఇచ్చి ఆలోచించే వారు ఒకరిద్దరు అక్కడక్కడ కనిపిస్తున్నారు. అందుకనే **మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు / మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్న వాడు / నూటికో కోటికో ఒక్కడే ఒక్కడూ.. లాగా మిగిలిపోతున్నాం.** ఇప్పుడు మానవత్వం ఉన్న మనుషుల సంఖ్య పెరగాలి. పెట్టుబడికి కాదు స్వేచ్ఛ మనిషికి కావాలి.

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : 18 సం॥ల వయస్సు నిండిన ఇద్దరు కుమారులు, 18 సం॥లలోపు వయస్సు ఉన్న ఒక కుమార్తెకు కలిగి వున్న ఉపాధ్యాయిని కుమార్తెకు చైల్డ్ కేర్ లీవు వాడుకొన వచ్చునా? ఇద్దరు పిల్లలుకంటే ఎక్కువ ఉన్నవారు చైల్డ్ కేర్ లీవు వాడుకొనరాదు అంటున్నారు.

– **కె.శ్రీమన్నారాయణ,** నెల్లూరు

**జవాబు** : చైల్డ్ కేర్ లీవు ఇద్దరు పిల్లలకు వాడుకోవచ్చు అని మాత్రమే ఉత్తర్వులలో ఉన్నది. అంతేకాని ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి అని లేదు. కావున ఉపాధ్యాయిని చైల్డ్ కేర్ లీవు వాడుకొనవచ్చును.

**ప్రశ్న** : వేసవి సెలవులలో ప్రసవించిన ఉపాధ్యాయిని పాఠశాల పున:ప్రారంభం రోజున పాఠశాలకు హాజరు కావాలా?

– **కె.రమణి,** కర్నూలు

**జవాబు** : అవసరం లేదు. వేసవి సెలవులలో ప్రసవించిన తేదీ నుండి 180 రోజుల ప్రసూతి సెలవు వర్తిస్తుంది. కావున తదనంతరము పాఠశాలలకు హాజరుకావచ్చును.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు సస్పెండ్ కాబడి, తిరిగి విధులలో చేరుటకు అనుమతించబడ్డాడు. అతనికి శిక్షణా సెన్సూర్ విధించారు. అంటే ఏమిటో తెలియజేయగలరు.

– **పి.పార్వతీపురం,** విశాఖపట్నం

**జవాబు** : సి.సి.ఏ. నిబంధనలలో రూల్ 9(1) ప్రకారం మరియు జిఓ ఎంఎస్ నం.53, తేదీ.04.02.1997 ప్రకారం సెన్సూర్ స్వల్ప దండనగా పరిగణించబడుతుంది. సెన్సూర్ వర్తించిన ఉద్యోగికి ఒక సంవత్సరం కాలం పదోన్నతికి అర్హత ఉండదు.

**ప్రశ్న** : వేసవి సెలవులలో పిహెచ్ అలవెన్స్ చెల్లిస్తారా?

– **కె.కృష్ణమూర్తి,** విజయవాడ

**జవాబు** : చెల్లించరు.

**ప్రశ్న** : 2008 డిఎస్‌సిలో స్కూల్ అసిస్టెంట్ సోషల్‌గా ఎంపికైన ఉపాధ్యాయుడు 19వ తేదీన, స్కూల్ అసిస్టెంట్ లెక్కలు గా చేరిన ఉపాధ్యాయుడు 25వ తేదీన ఉద్యోగంలో చేరారు. ఎవరు సీనియర్?

– **బి.మధుసూధన్,** శ్రీకాకుళం

**జవాబు** : ముందు సబ్జెక్టు వారీగా సీనియార్టీ లిస్ట్ తయారుచేసి తదుపరి ఇంటర్‌సే సీనియార్టీ ద్వారా సబ్జెక్టులను కలప వలసి వుంటుంది. అప్పుడు మాత్రమే సీనియార్టీ నిర్ణయించగలము.

**ప్రశ్న** : వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలంటే ఎంత సర్వీసు పూర్తి చేసుకుని ఉండాలి? ఎంత వెయిటేజీ కలుపుతారు?

– **సిహెచ్.సత్యనారాయణ,** కావలి

**జవాబు** : వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలంటే 20 సం॥ల సర్వీస్ పూర్తి చేసుకుని ఉండాలి. 5 సం॥లు గరిష్టంగా ఇంకా మిగిలి ఉన్న సర్వీసును వెయిటేజీగా కలుపుతారు.

**ప్రశ్న** : ఏపిజిఎల్ఐ లోను కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవచ్చా?

– **ఎల్.జగన్నాధం,** చిత్తూరు

**జవాబు** : ప్రస్తుతం చివరి చెల్లింపుకు మాత్రమే ఆన్‌లైన్‌లో అవకాశం వచ్చారు. లోను దరఖాస్తును త్వరలోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం ఇస్తారు.

**ప్రశ్న** : నేను 30.06.2024న ఉద్యోగ విరమణ చేస్తున్నారు. నాకు 01.07.2024 నుండి 18 సం॥ల ఇంక్రిమెంట్ రావలసి ఉంది. దానిని నోషనల్‌గా పెన్షన్‌కు కలుపు తారా?

– **పి.శిరోమణి,** ఒంగోలు

**జవాబు** : కలపరు. జిఓ నం.235 ఆర్థిక; తేదీ.27.10.1998 ప్రకారం ఉద్యోగ విరమణ తేదీ మరుసటి రోజు నుండే వార్షిక ఇంక్రిమెంట్‌కు మాత్రమే పెన్షన్‌కు నోషనల్‌గా లెక్కిస్తారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌ను పరిగణనలోకి తీసుకోరు.

**ప్రశ్న** : నేను 2004 ఆగష్టులో కారుణ్య నియామకంలో ఉద్యో గంలో చేరాను. ప్రస్తుతం నా వయస్సు 50 సం॥లు. నేను పిఎఫ్ పార్ట్‌ఫైనల్ లోనుకు దరఖాస్తు చేసుకుంటే తిరస్కరించారు. సరియైనదేనా?

– **జె.వి. నాయక్,** విజయనగరం

**జవాబు** : సరియైనదే. పిఎఫ్ పార్ట్‌ఫైనల్ మంజూరు చేయాలంటే 20 సం॥ల సర్వీసు పూర్తిచేసుకుని ఉండాలి. లేదా 10 సం॥లు సర్వీసు మిగిలి ఉండాలి. మీకు రెండూ లేనందు వలన దరఖాస్తు తిరస్కరించి ఉంటారు.

**ప్రశ్న** : నేను ఫిబ్రవరిలో పాత పెన్షన్ విధానం ప్రకారం పన్ను లెక్కించి చెల్లించాను. ఈ–ఫైలింగ్ ప్రకారం నూతన పెన్షన్ ప్రకారం ఆదాయపు పన్ను మదింపు చేసుకోవాల నుకుంటున్నాను. చేసుకోవచ్చా?

– **ఎస్.ఎస్.ఎన్.మూర్తి,** కాకినాడ

**జవాబు** : చేసుకోవచ్చు.



# సమానత్వపు ముసుగులో

కాలం గడిచేకొలది ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలు బాగా పడిపోతున్నాయి. 2005 నుండి ప్రథమ్ సంస్థ నిర్వహిస్తున్న సర్వేలలో ప్రతీ సంవత్సరం మన విద్యా ప్రమాణాలు మరింతగా దిగజారుతున్నట్లు తెలుస్తున్నది.

ఎ) 2005లో 5వ తరగతి విద్యార్థులలో 38% మంది తెలుగులో 2వ తరగతి స్థాయి ఉన్న చిన్న కథను చదవలేకపోగా అదే 2022 వచ్చేటప్పటికి వారి శాతం 63%కు దిగజారింది. అనగా సుమారు 25% పతనం అయ్యింది.

బి) 2005లో 5వ తరగతి విద్యార్థులలో 51% మంది చిన్న భాగాహారాలు చేయలేక పోగా అదే 2022 వచ్చేటప్పటికి వారి శాతం 70%కు దిగజారింది. అనగా సుమారు 19% పతనం అయ్యింది.

సి) 2012లో 5వ తరగతి విద్యార్థులలో 52% మంది మూడు పదాలు ఉన్న ఇంగ్లీష్ వాక్యం చదవలేకపోగా అదే 2022 వచ్చేటప్పటికి వారి శాతం 57%కు దిగజారింది. అనగా సుమారు 5% పతనం అయ్యింది.

2000 వ సంవత్సరం నుండి ప్రభుత్వాలు ... బడిలో చదివే విద్యార్థులకు వివిధ ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. మధ్యాహ్న భోజనం, టెక్స్ట్ బుక్స్, యూనిఫాం, సైకిళ్ళు, ఇంగ్లీష్ మీడియం, కంప్యూటర్ ఎడ్యుకేషన్, డిజిటల్ క్లాస్ రూమ్ ఇంకా అమ్మఒడి, చిక్కీలు, ట్యాబ్‌లు వివిధ పథకాలు ... స్కాలర్ షిప్‌లు అమలు చేస్తున్నారు. తల్లిదండ్రులు కూడా చదువుపై మరింత శ్రద్ధ కనబరుస్తున్నారు. మరొకవైపు ప్రైవేట్ బడులలో చదివే విద్యార్థుల శాతం ఏయేటి కాయేడు పెరుగుతూనే ఉంది. అయినా విద్యా ప్రమాణాలు మరింతగా దిగజారుతున్నాయి.

దీనికి అత్యంత ముఖ్యమైన కారణం 'ఇంగ్లీష్ మీడియం'. ఒక వైపున ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పెరిగే కొలది ... 10 సంవత్సరాలు బడికి వెళ్ళినా కూడా కనీసం చదవడం, రాయడం రాని విద్యార్థుల సంఖ్య గణనీయం గా పెరుగుతూనే ఉంది. దీనికి విద్యార్థులు చదువుతున్న పరభాషా మాధ్యమమే (ఇంగ్లీష్ మాధ్యమం) అత్యంత ప్రధాన కారణం. మిగతా ముఖ్యమైన కారణాలు - జవాబుదారీతనం లేకపోవడం, పరీక్షలలో మాస్ కాపీయింగ్-మూల్యాంకనంలో అధిక మార్కులు వేయడం లాంటివి.

2022 జూలై లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ బడులలో బేస్ లైన్ పరీక్షను నిర్వహించింది. అందులో 10 లక్షల మంది పైగా విద్యార్థులు రెండు వాక్యాలు ఉన్న తెలుగు పేరా ను కూడా చదవలేకపోయారు. 17 లక్షల మందికి పైగా విద్యార్థులు I like this book, this is my house లాంటి చిన్న ఇంగ్లీష్ వాక్యాలు కూడా చదవలేపోతున్నారు అని తేలింది. అయినా ఆ ఫలితాలు తల్లిదండ్రులకు కానీ, పౌర సమాజానికి కానీ తెలియపరచలేదు. కనీసం వాటిని చట్టసభలలో కూడా చర్చించలేదు.

వీరిలో అత్యధికులు పేదవర్గాలకు చెందినవారే!! పేద తల్లిదండ్రులకు కనీసం వారి పిల్లలు ఏ స్థాయిలో ఉన్నారు అనికూడా చెప్పలేదు అంటే.... ప్రభుత్వం వాస్తవాలను ఎంతగా దాచిపెడుతుందో మనం అర్థం చేసుకోవచ్చు.

### మార్కులతో మభ్యపెడుతున్నారు :

ఒక వైపు విద్యా ప్రమాణాలు దారుణంగా పడిపోతుండగా ... మరొక వైపు ఈ ప్రమాణాల దిగజారుడు తల్లిదండ్రులకు అర్థం కాకుండా చేయడానికి 'పరీక్షలలో... ముఖ్యంగా పబ్లిక్ పరీక్షలలో మార్కుల వరదను సృష్టిస్తున్నారు. తద్వారా తల్లిదండ్రులను భ్రమల్లో ఉంచుతున్నారు.

కొందరి వాదన ఏమిటంటే 10వ తరగతిలో ఇంగ్లీష్ మీడియం వారే అధికంగా పాస్ అవుతున్నారు అంటే అందరికీ ఇంగ్లీష్‌లో పాఠాలు బాగా అర్థం అవుతున్నాయి అని. ఇదే విషయాన్ని వారు పదే పదే ప్రచారం చేస్తున్నారు.

10 ఫలితాలలో నిజం బయటపడాలంటే, వాస్తవ విద్యా ప్రమాణాలు తెలియాలంటే... పబ్లిక్ పరీక్షలు సీసీటీవీ కెమెరా ల పర్యవేక్షణలో జరగాలి. జవాబు పత్రాల మూల్యాంకనం కూడా సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో జరగాలి. మరియు మూల్యాంకనం చేసిన జవాబు పత్రాలు సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్ ) చేయాలి.

ఎందుకంటే జవాబు పత్రాలు రీవాల్యుయేషన్ కోసం అప్లయ్ చేసే వారిలో అత్యధికులు ఇంగ్లీష్ మీడియం వారే. అందుకని పేపర్ దిద్దేవాళ్ళు .... ఇంగ్లీష్ మీడియం వారికి మార్కులు కుమ్మరిస్తున్నారు. మార్కులు ఎక్కువ వేస్తే ... రీవాల్యుయేషన్ అనేది ఉండదు. తద్వారా పేపర్లు దిద్దే ఉపాధ్యాయులు... సరిగా దిద్దలేదని సంజాయిషీ అడిగే అవకాశం ఉండదు. అందుకనే ఇంగ్లీష్ మీడియం వారికి మార్కులు తెగ వస్తున్నాయి.

మరొక కారణం ... ఇంగ్లీష్ మీడియం వారు అందరూ పాస్ అయ్యేటట్లుగా మార్కులు వేయడం, తెలుగు మీడియం వారికి మాత్రం తక్కువ వేస్తున్నారు అన్న సందేహం కూడా చాలా మందిలో ఉంది.

ఇక ఇంగ్లీషు మీడియంను పైకెత్తి, మాతృభాషా మాధ్యమంను వ్యతిరేకించే వారికి పేదలపై ఎంత ప్రేమ ఉందో తెలుసు కోవడానికి రెండు లిట్మస్ పరీక్షలు చేద్దాం...

1. రాష్ట్రంలోని అత్యధిక ప్రభుత్వ ప్రాధమిక బడులలో ఒకరు లేదా ఇద్దరు టీచర్లు మాత్రమే ఉన్నారు. వారు 1 నుండి 5 తరగతుల పిల్లలకు పాఠాలు బోధిస్తున్నారు. అంటే ఆ ఉపాధ్యాయులు బడి జరిగే 4 గంటల 45 నిమిషాల సమయంలోనే, 5 తరగతుల పిల్లలకు పాఠాలు బోధిస్తు న్నారు. అనగా ప్రతీ క్లాస్ వారికి సగటున రోజులో 57 నిమిషాలు (ఒక టీచర్ మాత్రమే ఉన్నట్లయితే) మాత్రమే పాఠాలు బోధిస్తున్నారు. తద్వారా వారికి 5 సం॥లలో వారికి సగటున పాఠాలు జరిగే సమయం ఒక సంవత్సరం మాత్రమే.

   ఇది విద్యాహక్కు చట్టానికి పూర్తి వ్యతిరేకం .. ఎందుకంటే విద్యాహక్కు చట్ట ప్రకారం, ప్రతీ తరగతి విద్యార్థికి సంవత్సరానికి 800 గంటలు పాఠాలు జరగాలి. కానీ 175 గంటలే పాఠాలు జరుగుతున్నాయి (ఒక టీచర్ మాత్రమే ఉంటే).

   ప్రభుత్వం పేద పిల్లలపై చూపిస్తున్న ఈ వ్యవస్థీకృత వివక్షతను ఎప్పుడైనా వారు ప్రశ్నించారా?

   ప్రభుత్వ స్కూల్ లో ఉన్న అత్యధిక మంది విద్యార్థులు బీసీ, ఎస్సీ, ఎస్టిలలోని పేద వర్గాలు. అయినా ఏనాడూ ఈ వివక్షతపై ప్రభుత్వాన్ని మాటమాత్రమైనా ప్రశ్నించని వారికి పేదలపై ప్రేమ ఉందని చెప్పడం వాస్తవమేనా?

2. వాస్తవ విద్యాప్రమాణాలు తెలియపరిచే .. బేస్‌లైన్ పరీక్ష మార్కుల గురించి వారు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు. పిల్లల స్థితిగతులు తల్లిదండ్రులకు కూడా చెప్పని ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు. ఎందుకు మౌనంగా ఉంటున్నారు? అని మనల్ని మనం ప్రశ్నించుకుంటే కానీ వాస్తవం ఏమిటి? వారి అసలు లక్ష్యాలు ఏమిటి? పేదలపై వారు చూపించే కపట ప్రేమ వెనుక దాగిఉన్న వాస్తవాలు తేటతెల్లమవుతాయి.

ఇంగ్లీషు మీడియం మాత్రమే కావాలనుకునే వారు ఈశాన్య రాష్ట్రాలలో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలి. ఈశాన్య రాష్ట్రాలలో అత్యధికులు గిరిజనులు. వారికి వివిధ భాషలు, సంస్కృతులు ఉన్నాయి. కాని, వారి భాషకు లిపి లేదు. దానితో చదువుకునే అవకాశం వారికి లేకుండా పోయింది. 1920 ప్రాంతంలో క్రిస్టియన్ మిషనరీలు ఏర్పాటు చేసిన బడుల ద్వారానే వారికి చదువు లభించింది. అప్పటినుండి నాగాలాండ్ రాష్ట్రాలలో ఇంగ్లీషు మీడియం మాత్రమే ఉంది. ఇప్పటికీ వారు ఇంగ్లీషు మీడియంలోనే చదువుకుంటున్నారు. అయినా ఇతర రాష్ట్రాలకంటే ఎక్కడా ముందంజలో లేరు. ఇంగ్లీషు మీడియంలో చదివినా వారు ఎదగలేకపోవడానికి కారణం వారి చదువులు మాతృభాషలో లేకపోవడమే. విద్యాపరంగా అభివృద్ధి చెందక పోగా వారి భాష, సంస్కృతి అంతరించిపోయాయి.

ఇక మన రాష్ట్రం ఈశాన్య రాష్ట్రాల కంటే విద్యాపరంగా ముందంజలో ఉన్నప్పటికి కనీసం చదవడం, రాయడం, సాధారణ లెక్కలు కూడా చేయడం రాని బడి విద్యార్థులలో అత్యధికులు బీసీ, ఎస్సీ, ఎస్.టీ వారే. మరి వారికి సరిగా చదువురావడం లేదని ప్రభుత్వాన్ని ఒక్కసారి కూడా ప్రశ్నించని వారికి ... పేద పిల్లల భవిష్యత్తు గురించి కనీస బాధ్యత కూడా లేదని అర్థం అవుతుంది. వారి అసలు లక్ష్యం 'తెలుగు సంస్కృతి నశించాలి,

పేదలపై నిజంగా ప్రేమ ఉంటే వారి అభ్యసనా ఫలితాలు మెరుగు అవ్వడానికి ఏమేమి చెయ్యాలి అని ఆలోచించండి. అంతేకాని సమానత్వం అన్న సాకుతో వారికి కనీసం చదవడం కూడా రాకుండా చేసి, వారిని నిరక్షరాస్యులుగా మారుస్తూ .... వారిని అభివృద్ధిలో భాగస్వాములు కాకుండా, జీవితంలో ఎదగడానికి ఆస్కారమే లేకుండా చేయడం సరికాదు.

(సోషల్ మీడియా నుండి) **- డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్**

(7వ పేజీ తరువాయి)

## దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ

రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ యుటియఫ్ ఆశయ సాధనకు ఉపాధ్యాయులు అందరినీ ఒకతాటిపైకి తీసుకురావాలని, ప్రజలతో, తల్లిదండ్రులతో సంబంధాలు మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా గడిచిన 50 సం॥లలో నిర్ణయించబడిన లక్ష్యాలు, ఆశయ సాధనకు జరిగిన కృషి సమీక్షించి రాబోయే కాలానికి సంఘాన్ని ముందుకు నడిపించేందుకు, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు చేయవలసిన కర్తవ్యాలను నిర్ణయించుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 600మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. బాపట్ల జిల్లా శాఖ అతిథ్యం ఇచ్చి తగు ఏర్పాట్లు చేసింది.

# Homogenization of Education in Tripura

- Saibal Ray

In the capitalist world, educationists are using a term to describe the position that the owners of capital are currently taking on education. That word is "Homogenization". "If education is to serve its real purpose in a country like India, its content must be somewhat different from that of developed. countries. This does not mean that the basic concepts of physics, chemistry or mathematics should not be taught in India; simply, all these topics must be organized in a syllabus in such a way that the impact of which will not be less than what is taught in developed countries and at the same time meet the specific needs of our country. For a long time, such a view has been accepted and supported in the intellectual circle of our country.

"What is happening to us in the neo-liberal era is quite the opposite. Multinational corporate around the world want to borrow workers who can relocate from one country to another very easily, In addition to the context of such smooth mobility of the employees, the attitude and mental structure of the recruited employees must be adapted to the common environment required for the movement of capital from one country to another-so the capital does not like any obstacle in sending workers from country to country. In short, globalized capital prefers the ideologically educated middle class. While hiring employees, large companies try to make sure they are as similar as possible, and since such workers can be found only in big cities, they prefer to hire employees from places that are either from big cities or areas close to it.

Therefore, capitalism has a keen interest in the formulation of a homogeneous education system all over the world. The common education system is based on social support for the common recruitment policy they run for their own profit. In a country like India, neo-liberalism wants to see that system, and that is what the Government's new education policy is trying to do. Naturally, since the political change in our state Tripura in 2018, the State Government is also taking all decisions based on the main idea of the education policy of the Central Government. Be it adopting a "policy to regulate and encourage private participation in school education sector of Tripura" or issuing guidelines to hand it over to the CBSE in the name of "Vidyajyoti School under Mission 100".

All the education programs of the State Government are aimed at reaching the essence of corporate-oriented education to the boys and girls of middle-and upper-class families. The way the Ministers of the Education Department, officials and some newspapers are spreading the theory of education revolution, several question marks are definitely there. They are demanding in the Mission-100 scheme, the quality of education in 100 schools will increase tremendously. If we look at the list of schools, we can say that the top 100 schools in the state have been selected in terms of infrastructure and quality. Where does the credit for making the best school come from? If it can be assumed that the quality of education will be greatly improved in this scheme then the question is for which sector of students does the State Government want to improve the quality of education? According to the Hon'ble Minister, 92,000 students are studying in these schools. In the future, this number will be increased to 1 lakh 20 thousand. According to data from the Education Department in March 2021, there are 7,06,003 students studying in schools in the state. So, statistics say that the State Government is going to provide good education for only 13 percent to 17 percent of the students of the state. Who will take the responsibility of the education of the remaining 83 to 87 percent of the students? It is not easy to keep the whole body healthy by making only one part of it healthy.

It is difficult to tune in with those who call hourly basis engagement of a teacher by SMC is a government job. Where a teacher will get the opportunity to work for a maximum of 30 hours in a month at the rate of Rs.200/-per hour. That is, the monthly income of a teacher can be a maximum of 6 thousand. How can this be accepted?

In the state of free education, every student will have to pay Rs 1,000 as development fee every year, all other subscriptions at the rate of CBSE. No one has to tell which part of our state the guardians are able to pay this sub-

scription? For registration purpose, at class 9, students are to pay Rs.1,300/- and students of class 11 pay the same amount for enrolment purpose.

Not only this, medium of instruction and examination will be only English from the academic year 2024-25 from Class I to XII which is completely unscientific and detrimental towards large number of vernacular students of Tripura. According to the research study of UNESCO, classroom Interaction and medium of study should only be in vernacular language in a multilingual country like India. Likewise, learning gap has been observed among the students of Tripura because of this unscientific method English medium study. Hence, admission in these schools has been decreased immensely in the current academic session.

Mission Vidyajyoti is a pilot project of the Government. The success and failure of this project can be calculated by making the students of Tripura a scapegoat and may be implemented in other states later. Its objective is to introduce a One Nation, One Board, One Education policy. As of the day i.e. completion of the last academic year and starting of a new one, it is experienced as an ultimate failure keeping the fact that more than 90% of students are from Bengali and Kok Borok speaking background.

The present State Government is working hand in hand with the Central Government to realize the deep interest of capitalism in the formulation of a homogeneous education system all over the world. As a result, there is a huge disparity between students. The way the digital division was created in our state along with the rest of the country from the Covid period, the current projects will create divisions. As a result, children of low-income families will be lost from school. This is what we have witnessed across the country in the last two years during the economic turmoil.

Naturally, the people of the country will have to protest all the proposals and schemes of such homogenization of such education by the state and central governments and continue to fight for the continuation of the system of free universal education for all the children of the country by cancelling them.

వలే మారింది. ప్రైవేటీకరణ భారీ ఎత్తున ఈ రెండు రంగాల్లో పెరగడం వల్ల పేద మధ్యతరగతి ప్రజల ఆదాయంలో దాదాపు 65% శాతం వీటి కొరకే ఖర్చు పెడుతూ, ఆర్థికంగా సామాజికంగా వెనుకబడుతున్న పరిస్థితి నెలకొంది. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో దేశంలో నూటికి 80% వరకూ ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల ఆదాయంలో పెరుగుదల లేకుండా, కేవలం శత కోటీశ్వరులు ఆదాయం పెరుగుదలే దేశాభివృద్ధికి సంకేతంగా ఉంది.


అభివృద్ధి పేరుతో ఈ దశాబ్ది కాలంలో అనగా 2014-2024 మధ్య దేశాన్ని పాలించిన కేంద్ర ప్రభుత్వం సాక్షాత్తూ 155 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసింది. అంటే ప్రతీ సెకనుకు 3.4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసింది.

కేంద్ర ప్రభుత్వానికి ప్రతి నెలా కేవలం జి.యస్.టి రూపంలో సగటున 1.60 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఏప్రిల్ నెలలో రికార్డ్ స్థాయిలో 2.10 లక్షల కోట్ల రూపాయలు జి.యస్.టి వచ్చింది. ప్రభుత్వాలకు ఎంత ఆదాయం వస్తున్నా పరిశ్రమలు స్థాపనకు పూనుకోవడం లేదు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. చదువుకున్న యువతకు ఉద్యోగావకాశాలు లేక నిరాశతో ఉన్నారు. కొందరు వలసలు పోతున్నారు. విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు లేకపోవడం, పోస్టులు ఖాళీగా ఉండటంతో ఎంతో మంది ఉత్తీర్ణత సాధించినా, తగినన్ని నైపుణ్యాలు లేక, మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారు.. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న మనదేశంలో అందరికీ ఉపాధి లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది?

దేశాభివృద్ధి అంటే ప్రజల అందరి అభివృద్ధి అని గ్రహించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. కార్పొరేట్ టాక్స్ పెంచాలి. సంపద వికేంద్రీకరణ చేయాలి. ప్రభుత్వ రంగం సంస్థలను బలో పేతం చేయాలి. పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. "సంపన్నుల సంపద దేశాభివృద్ధి కాదని, సామాన్య ప్రజల అభివృద్ధే దేశాభివృద్ధి అని" కొత్త పాలకులైనా త్వరలో గ్రహించాలి. మన స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద దేశంగా భారత్ ఆవిర్భవించాలని ఆశిద్దాం...

**ఐక్యఉపాధ్యాయ**

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |





# సంపన్నుల సంపదే... దేశాభివృద్ధా?

ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, సుమారు 3.75 ట్రిలియన్ డాలర్లతో గత ఏడాది 2023లో భారత్ ఆవిర్భవించింది. అంతేకాకుండా 7.2% శాతం జిడిపి వృద్ధి కనపడుతున్నదని జాతీయ, అంతర్జాతీయ సంస్థల ఆర్థిక నివేదికలు చెబుతున్నాయి. అదే సమయంలో సుమారు ముప్పై కోట్ల మందికి మూడు పూటలా తిండి లేదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ఆర్థిక అభివృద్ధి సంపన్నుల అభివృద్ధే తప్పా, సామాన్య ప్రజల అభివృద్ధి కాదని గ్రహించాలి. కానీ నేటి పాలకులు సంపన్నుల అభివృద్ధే దేశాభివృద్ధిగా చిత్రీకరిస్తూ, అతిత్వరలో భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 500 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని చెప్పటం హాస్యాస్పదం. ఏ రంగంలో కానీ, ఏ అంశంలో కానీ అంతర్జాతీయ సంస్థలు ప్రకటించే ఏ సూచిక చూసినా, భారత్ అట్టడుగు స్థాయిలో ఉంది. పాలకులు చెబుతున్న మాటలకు, 143 కోట్ల భారత ప్రజల నిజ జీవితాలకు ఉన్న అంతరం ఆకాశానికి - భూమికి మధ్య ఉన్నంత తేడా ఉంది.



ఐ.ప్రసాదరావు
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

ప్రపంచ స్థాయిలో వివిధ అంశాల్లో మనదేశం యొక్క సూచికలు పరిశీలిస్తే ఇట్టే అర్థమవుతుంది. ప్రపంచ ఆర్థిక అంతరాల సూచకలో 127 స్థానంలో, పేదరికం, ఆకలి కేకల్లో 111వ స్థానం, అవినీతిలో 93 స్థానం, సంతోష సూచీలో 126, మహిళా భద్రతలో 128, లింగ వివక్షతలో 108, ప్రజాస్వామ్య సూచీలో 104, నిరుద్యోగంలో 86వ స్థానంలో, ఇంకా స్థూలంగా చూస్తే మానవ అభివృద్ధి సూచికలో 134వ స్థానంలో నిలిచింది. మరియు ప్రతీ సంవత్సరం లక్షల సంఖ్యలో విద్యార్థులు, వ్యాపార వేత్తలు విదేశాలకు వలస పోతున్నారు. నేటికీ అనేక చోట్ల సామాజిక వివక్షతలు, వికసిత్ పేరుతో విభజన రేఖలు ఉంటు న్నాయి. ఇవి భారత సామాన్య ప్రజల ఆర్థిక, ఆరోగ్య, సామాజిక పరిస్థితులకు నిదర్శనంగా కనపడుతున్నా, దేశం అభివృద్ధి చెందింది అని చెప్పటం మోసపుచ్చడమే. 1991 నూతన సరళీకరణ ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగాలు ధ్వంస మయ్యాయి. ప్రభుత్వాలు ప్రైవేటీకరణకు పెద్దపీట వేస్తూ కార్పోరేట్లుకు, బడా పారిశ్రామిక వేత్తలకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తూ వారి వ్యాపారాల అభివృద్ధికి అండదండలు అందించడం ఇటువంటి సంపన్నుల ఆర్థిక అభివృద్ధే దేశాభివృద్ధి అవి పాలకులు చెబుతున్న మాటలు. ఈ ధనవంతులు అభివృద్ధి చెందితే ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి అని నమ్మపలు కుతున్నారు.

ఇటువంటి సందర్భాలలో ఈ పాలకుల ఏలిక ఎందుకు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1961లో ఒకే ఒక్క బిలియనీర్ భారత్‌లో ఉండగా, 2022 నాటికి 162 మంది, నేటికీ 2024 మే నెల నాటికి 200 బిలియనీర్లు భారతదేశంలో ఉన్నట్లు "ఫోర్బ్స్" పత్రిక వెల్లడించింది. కేవలం ఒక శాతం 1% ఉన్న బిలియనీర్ల వద్ద 40% శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది. మొత్తం 13,223 మంది శత కోటీశ్వరులు వద్ద దాదాపు 60% శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది. అదే సమయంలో మధ్య తరగతి ప్రజల వద్ద ఉన్న దేశ సంపద కేవలం 6.5% శాతం ఉండుట గమనించ దగినది. అందుకే ఇటీవల "పికెట్టి" బృందం "దేశ సంపద పెరిగినంత మాత్రాన, ప్రజల ఆదాయం పెరిగినట్లు కాదు" అని తెలిపింది. ముఖ్యం గా కరోనా కాలంలో పోగొట్టుకున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలు నేటికీ అందరికీ అందుబాటులోకి రాలేదు. ప్రవేటీకరణ వలన అనేక మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. దీనికితోడు "ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్" అన్ని రంగాల్లో చొరబడుతూ నిరుద్యోగులకు మరింత నిరాశ కలుగచేస్తున్నది.

ప్రజల వాస్తవ ఆదాయం పెరుగుట లేదు. ప్రభుత్వాలు అందరికీ అందించవలసిన విద్య, వైద్యం కూడా అందని ద్రాక్ష




# రక్తదాన శిబిరం

# రాష్ట్ర కార్యదర్శి ఏ.కె.ఎస్. ప్రథమ వర్ధంతి

యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఏ.కృష్ణ సుందర రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా మే 9న యుటిఎఫ్ ఎన్.టి.ఆర్. జిల్లా మరియు రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్. జిల్లా ప్రధానకార్యదర్శి ఏ.సుందరయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ వారికి ఈ రోజు రక్త దానం చేయుటకు ముందుకు వచ్చిన 25 మంది టీచర్స్ ను అభినందనలు తెలిపారు.

యు.టి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి యస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ కృష్ణ సుందర రావు గారు వారి సర్వీస్ మొత్తం




యు.టి.ఎఫ్ సంఘంలో పలు బాధ్యతలు నిర్వహించి సంఘానికి విశేష కృషి చేశారు అని ఆయన చెప్పారు.వారి చేసిన సేవ మార్గంలో మనం అంతా పని చేసి యు టి ఎఫ్ సంఘాన్ని ముందుకు తీసుకెళ్ళాలని ఆయన సూచించారు. రాష్ట్ర కార్యదర్శి కే.ఏ. ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ సుందరరావు గారిని స్మరించుకుంటూ యు.టి.ఎఫ్. ఎన్.టి.ఆర్. జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్త దానం శిబిరం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ ఏ.కె.ఎస్. నిరాడంబర కలిగిన నాయకుడన్నారు. పూర్వ రాష్ట్ర కోశాధికారి కె. సంజీవ రెడ్డి మాట్లాడుతూ నూజివీడు ప్రాంతంలో యు.టి.ఎఫ్ సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.

రక్తదానం చేయుటకు అర్హత కొంత మంది పొంది దానం చేసిన వారిలో పి.లీల, ఏ.అనంత్‌కుమార్, ఎం.రత్నకమల్ బాబు, వి.వసంతరావు, జి.లక్ష్మీ నారాయణ, పి.కారుణ్య దేవ, యస్. ఆర్. హెచ్. దేవ్, బొల్లా వెంకటేశ్వర రావు, యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం సిబ్బంది బి.శిరీష్‌బాబు, ఏ.కిరణ్ తదితరులు వున్నారు.

జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, జిల్లా కోశాధికారి పి.నాగేశ్వర రావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ.గోపాల కృష్ణ, జిల్లా కార్యదర్శిలు ఏ.అనంత్ కుమార్, బి.రమణయ్య, డి.హరి ప్రసాద్, ఎం.లలిత శ్రీ, జి.ముక్తేశ్వర రావు, ఏ.నరసింహ రావు, చలపతి రావు, సిటీ నాయకులు జానకి, యోగేశ్వరీ, కృష్ణ సుందర రావు కుమారుడు అక్కినేని మిథిలేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

UTF ఉద్యమ వార్తలు

# జిల్లా సమావేశాలు

### విజయనగరం

విజయనగరం జిల్లాలో జిల్లా స్థాయి ఉద్యమ శిక్షణ తరగతులు ఏప్రిల్ 25,26 తేదీల్లో జరిగాయి మొదటిరోజు మొదటి సెషన్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ సంఘ నిర్మాణం పని పద్ధతులు వివరించారు. జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర పట్నాయక్ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహన్ రావు హాజరయ్యారు.

కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ, సంఘ నిర్మాణం నాలుగు అంచెల్లో జరుగుతుందని అందులో హై స్కూల్ శాఖలు పునాదిగా ఉంటాయని కాబట్టి వాటిని పటిష్టపరచుకోవాల్సిన అవసరాన్ని చెప్పారు. మండలాల్లో నూటికి నూరు శాతం ఉపాధ్యాయులు మన సంఘంలో చేరేటట్టుగా కృషి చేయాలి అని, సమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రెండవ సెషన్లో లీవ్ రూల్స్‌ను వివరించారు.

మధ్యాహ్నం సెషన్ లో వర్ధమాన ఆర్థిక రాజకీయ పరిణామాలను రాష్ట్ర సహాధ్యక్షులు కే సురేష్ కుమార్ వివరించారు. జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అన్న మార్క్స్ మాట ను ఉత్పత్తి సంబంధాలు అని అర్థం చేసుకోవాలి, ప్రస్తుతం ఉన్న పోస్ట్ మోడ్రనైజేషన్ అందరికీ వర్తించే అంతర్జాతీయ సమస్యలు లేకుండా ఏ వ్యక్తికి ఆ వ్యక్తి పరిష్కారం చూసుకోవాలి అనే ఒక తప్పుడు విధానాన్ని ప్రచారం చేస్తుంది అన్నారు.

రెండవ రోజు మొదటి సెషన్ను ప్రస్తుత పరిస్థితులు సవాళ్లు అనే అంశాన్ని ఎంవిఎస్ శర్మ ఉపన్యాసకులుగా వచ్చారు. జిల్లా కోశాధికారి భాస్కరరావు ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. రాష్ట్ర కార్యదర్శి కిషోర్ కుమార్ హాజరయ్యారు శర్మ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో ప్రజాస్వామ్య హక్కులు అంచవేయబడుతున్నాయని పత్రికలకు సెన్సార్ షిప్ చేస్తూ ఉన్నారని సోషల్ మీడియా ప్రజల ఆలోచనలను ప్రభావితం చేస్తూ ఉందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏ వి ఆర్ కె ఈశ్వరరావు జిల్లాలో జరుగుతున్న శేషగిరి విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణం, శేషగిరి వర్ధంతి సభ, నియోజకవర్గ స్థాయిలో ఉద్యమ తరగతులు మొదలైన అంశాలను వివరించారు.

అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రను వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు ప్రిన్సిపాల్ గా ఉన్నారు.

ఎన్ వి మాట్లాడుతూ ఉద్యమ చరిత్రలోనే ముఖ్య ఘట్టాలను వివరించారు. పాఠశాల రీఓపెనింగ్ అనంతరం జీవో 117 రద్దు కోసం పెద్ద పోరాటం చేయాలి అని పిలుపునిచ్చారు. అర్థ దశాబ్ద కాలం తరువాత జిల్లాలో జరిగిన ఉద్యమ తరగతులు ఉపాధ్యా యుల్లో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపాయి.

### కృష్ణా

జిల్లా ఉద్యమ శిక్షణా తరగతులు ఏప్రిల్ 26,27 తేదీలలో రెండు రోజుల పాటు జిల్లా కార్యాలయం, మచిలీపట్నంనందు జరిగాయి. జిల్లా అధ్యక్షులు బి.కనకారావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

రాష్ట్ర కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. మొదటి రోజు ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు 'ఉద్యమాలు – నిర్బంధాలు' అనే అంశంపై, రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ 'ఆర్థిక విధానాలు – ఉద్యోగులపై ప్రభావం' అనే అంశంపై, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ 'నిర్మాణం – పని పద్ధతులు' అనే అంశంపై బోధించారు.

రెండవ రోజు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు 'విద్యారంగం – పరిణామాలు' అనే అంశంపై, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు 'భారత రాజ్యాంగం – విద్యారంగం' అనే అంశంపై, జిల్లా ప్రధానకార్యదర్శి జె.లెనిన్‌బాబు 'జిల్లా ఉద్యమ నిర్మాణం' అనే అంశంపై, రాష్ట్ర ఆడిట్ కమిటీ ఛైర్మన్ టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు 'లీవ్ రూల్స్–పెన్షన్ రూల్స్' అనే అంశంపై బోధించారు. జిల్లా సహాధ్యక్షులు ఎం.డి. షౌకత్ హుస్సేన్ వందన సమర్పణతో కార్యక్రమం ముగింపు జరిగింది. మొదటి రోజు 165మంది, రెండవ రోజు 140మంది కార్యకర్తలు హాజరై శిక్షణా తరగతులను విజయవంతం చేసారు.

### ఎన్.టి.ఆర్.విజయవాడ

ఎన్.టి.ఆర్. జిల్లాలో ఏప్రిల్ 26,27 తేదీలలో రెండు రోజులు యుటియఫ్ ఉద్యమ శిక్షణా తరగతులు యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగాయి. శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు వ్యవహరించారు.

మొదటి రోజు 'నిర్మాణం – పని పద్ధతులు' అనే అంశంపై యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, 'విద్యారంగ పరిణామాలు' అనే అంశంపై యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.. మనోహర్ కుమార్, 'ఏపిజిఎల్ఐ సమస్యలు – పరిష్కారాలు' అనే అంశంపై జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస రావు, 'వర్తమాన ఆర్థిక రాజకీయ పరిణామాలు' అనే అంశంపై ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు బోధించారు.

రెండవ రోజు 'లీవ్ రూల్స్ – పెన్షన్ రూల్స్' అనే అంశంపై రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు, 'జిల్లా ఉద్యమ నిర్మాణం' అనే అంశంపై జిల్లా ప్రధానకార్యదర్శి ఏ. సుందరయ్య, 'ఉద్యమాలు – అనుభవాలు' అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు బోధించారు. చివరిగా ఏపిజిఎల్ఐ తాజా పరిణామాలు గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ ప్రజంట్ చేసారు.

**నెల్లూరు**

నెల్లూరు జిల్లా కార్యదర్శి వర్గ సమావేశము ఏప్రిల్ 21న యుటియఫ్ జిల్లా కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు వి.వి శేషు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశమునకు ముఖ్య అతిథి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని జీవో 117ను రద్దుచేసి విలీనం ప్రక్రియని రూపుమాపి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని తద్వారా ఉన్నత పాఠశాలలను బలోపేతం చేయాలని ఆ విధమైన చర్యలు ప్రభుత్వాలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులలో ప్రతిభను గుర్తించి జిల్లాలోని ప్రతి మండల స్థాయిలో విద్యార్థులను, మెరుగైన ఫలితాలు సాధించుటకు కృషిచేసిన ఉపాధ్యాయులను యుటిఎఫ్ ఆధ్వర్యంలో అభినందించాలని, అలాగే స్వర్ణోత్సవ మహాసభల కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రాంతీయ కేంద్రాలలో సదస్సులు సమావేశాలు నిర్వహించాలని మహిళా కార్యక్రమాలు రూపొందించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. చలపతి శర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య, గౌరవాధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బి శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. రమాదేవి మరియు జిల్లా ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

**తిరుపతి**

యుటియఫ్ తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశం శ్రీకాళహస్తిలోని కైకాల వారి సత్రం నందు, జిల్లా అధ్యక్షులు జి జె రాజశేఖర్ గారి అధ్యక్షతన ఏప్రిల్ 30న జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొదటి నుండి ఉపాధ్యాయులను చైతన్యం చేయడం ద్వారా యూటీఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషిస్తున్నదని, సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో కూడినటువంటి నాయకత్వం ఉపాధ్యాయ సమస్య లను పరిష్కరించడంలో ముందుంటుందని, ఆ రకంగా యుటిఎఫ్ శ్రేణులు ఒకవైపు ఉపాధ్యాయులను సమస్యల పట్ల చైతన్యం చేస్తూనే మరోపక్క సమస్యలపై పోరాటానికి సరైన సమయంలో ప్రతిస్పందించాలని కోరారు. సంఘ చైతన్యం, ఉపా ధ్యాయులు పోరాటాల్లో చురుగ్గా పాల్గొనే పరిస్థితిని బట్టి సమస్యలు పరిష్కారమవుతున్నాయని పేర్కొన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు మాట్లాడుతూ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకంలో ఇప్పటికి రెండు వేల మంది ఉపాధ్యాయులు సభ్యులుగా చేరారని, భవిష్యత్తులో ఆ సంఖ్యను మరింత పెంచుకొని మరణించిన ఉపాధ్యాయుల కుటుంబానికి పెద్దమొత్తంలో సంఘీభావ విరాళాలను ఇచ్చేటట్లు చూడాలని కోరారు. ఐక్య ఉపాధ్యాయ పత్రికలో ప్రతి ఉపాధ్యాయుడు చందాదారుడుగా చేరడం ద్వారా యుటిఎఫ్ విషయాలతో పాటు సర్వీసు అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి జె రాజశేఖర్, ముత్యాల రెడ్డిలు మాట్లాడుతూ తిరుపతి జిల్లా యుటిఎఫ్ నాయకత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ప్రతిస్పందిస్తూ అవసరమైన మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని, అధికారులకు సకాలంలో ప్రాతినిధ్యాలు చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో చాలా క్రియాశీలకంగా పనిచేస్తోందని తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా సహాధ్యక్షులు కె ఎస్ బి సూర్యప్రకాష్, కందల శ్రీదేవి, కోశాధికారి రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు, సబ్ కమిటీ కన్వీనర్లు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి :** యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ సమావేశం డివిజన్ కన్వీనర్ పి శివకుమార్ అధ్యక్షతన ఏప్రిల్ 28న కాళహస్తిలో జరిగింది సమావేశంలో ఏపీజిఎల్ఐ, పీఎఫ్ సమస్యల తదితర సమస్యలపై చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు కె ఎస్ బి సూర్య ప్రకాష్, జిల్లా కార్యదర్శులు కె మోహన్‌బాబు, ఒ.విజయకుమార్, జిల్లా సీనియర్ నాయకులు జి శ్రీనివాసులు, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ ఓ మునెయ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్లు ఏ హేమాంబరధర రావు, కె భక్తవత్సలం, డివిజన్ నాయకులు ఎస్ ఈశ్వరయ్య, బి రవికుమార్, పురుషోత్తం, కె సుబ్రహ్మణ్యం, ఢిల్లీ బాబు, మణి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ వార్తలు

**అల్లూరి సీతారామరాజు (పాడేరు)**

**కూనవరంలో** మే ఒకటిన ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా జరిగింది. యు.టి.ఎఫ్. కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో పెదార్కూరు గ్రామంలో యు.టి.ఎఫ్. పతాకాన్ని సీనియర్ నాయకులు చిచ్చడి రామారావు ఎగురవేశారు. అనంతరం యు.టి.ఎఫ్. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యు.వెంకటనారాయణ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవంలో పోరాటంతోనే ఎన్నో రకాల హక్కులు సాధించడం జరిగిందని అన్నారు. కార్మికులు పోరాటం, కార్మికుల ఐక్యతను గుర్తిస్తూ నిర్వహించే సంబరమని, మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, ఎంతో మంది రక్త తర్పణమని ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటం చేసి సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమం లో పెదార్కూరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కాకినాడ**

కాకినాడ యూటీఎఫ్ హోం వద్ద కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలు జరిగాయి. కార్యకర్తలను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి అన్నారాము మాట్లాడుతూ శ్రమ జీవులకు




వ్యతిరేకంగా పని చేస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం చేసే క్రమంలో ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ చేసేందుకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని పిలుపు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.వి.వి.నగేష్, ప్రధానకార్యదర్శి టి రవి చక్రవర్తి, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర వర్మ, బి నాగమణి, ఐ ప్రసాదరావు, ఎన్.గోవిందరాజులు, సీ హెచ్ సూరిబాబు, జయప్రకాష్, వి మహేష్, వి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కోనసీమ**

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మే ఒకటిన మే డే ఉత్సవాలు అన్ని యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలాల్లో ఘనంగా జరిగాయి. అమలాపురం యుటిఎఫ్ హోమ్ దగ్గర మేడే వేడుకల్లో భాగంగా యు.టి.ఎఫ్. పథకాన్ని ఎగురవేసి నినాదాలు ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు పెంకె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఎనిమిది గంటల పని సమయం కోసం కార్మికులు రక్తాన్ని చిందించి, ప్రాణాలర్పించి సాధించుకున్న విజయోత్సవం ఫలితమే మేడే అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రావులపాలెం ఎంఆర్సి వద్ద జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతిబసు యు.టి.ఎఫ్. పతాకావిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై వి ఎస్ ఎన్ బాలాజీ, కుటుంబ సంక్షేమ అదనపు సహాయ కార్యదర్శి శ్రీ కె శ్రీనివాసరావు, మండల ఆఫీస్ బేరర్స్ దుర్గాప్రసాద్, విజయ భాస్కర్, సీనియర్ కార్యకర్త సోమయ్య,పి నిర్మలా కుమారి తదితరులు పాల్గొన్నారు. రాజోలు, సఖినేటిపల్లి, మల్కిపురం, ఆలమూరు, పి గన్నవరం, కొత్తపేట, అయినవిల్లి, కపిలేశ్వరపురం తదితర మండలాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. యుటిఎఫ్ నాయకులు కార్మికుల ఎదుర్కొంటున్న కష్టాలను, చరిత్రలో జరిగిన కార్మిక ఉద్యమాలు గురించి వివరించారు. కోనసీమ జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం టివి ఏఎస్ సుబ్బారావు గౌరవ అధ్యక్షులు బేతినీడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ఉద్యమస్ఫూర్తిని వివరించారు.

**కొత్తపేట :** మే డే సందర్భంగా కొత్తపేట బాలికోన్నతపాఠశాల వద్ద గల స్వర్ణోత్సవ స్థూపం వద్ద జండా ఆవిష్కరణ నిర్వహించిన యూ.టి.ఎఫ్ కొత్తపేటమండల శాఖ నిర్వహించింది. సీనియర్ నాయకులు కె.వి.రమణ, ఎమ్.వి.వి.సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. జిల్లా కార్యదర్శి వై.మురళి, మండల ప్రధాన కార్యదర్శి జి.రామ్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఎన్.రామసుందర రావు, సహధ్యక్షుడు పి.భాస్కర శాస్త్రి,మండల కార్యదర్శులు చోడే మూర్తి, గుత్తుల శ్రీనివాస్, బి.శ్రీరామకృష్ణ, ఎస్.కాశీ విశ్వనాథం, ఎమ్.ఏసేపు మహిళా కార్యకర్త శ్రీమతి కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

మేడే సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో యు.టి.ఎఫ్. ఎర్రజెండా రెపరెపలాడింది. రాజమహేంద్రవరం హోమ్ లో మే డే ఉత్సవాలు యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షులు పీ జయకర్, ప్రధాన కార్యదర్శి ఏ షరీఫ్ నేతృత్వంలో మే డే విశిష్టత గురించి వివరించారు. మహిళా అసోసియేట్ విజయగౌరీ ఉద్యమ గీతాలు పాడి ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా బాధ్యులు ఈవీవీఎస్ఆర్ ప్రసాద్, రాజేశ్వరి, ప్రకాష్, ఎం శ్రీనివాస్, రవిబాబు, విజయ్ బాబు, రూపస్ రావు తదితరులు పాల్గొన్నారు. బిక్కవోలు,గోకవరం, కోరుకొండ, నల్లజర్ల, దేవరపల్లి మండలాల్లో కూడా మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవరపల్లి లో జరిగిన మేడే కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు శంకరుడు పాల్గొన్నారు.

**బాపట్ల**

మేడే సందర్భంగా యుటియఫ్ బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.ఇ.ఓ. కార్యాలయం వద్ద యుటియఫ్ జండాను జిల్లా శాఖ అధ్యక్షులు జె.వినయ్ కుమార్ ఆవిష్కరణ చేయడమైనది. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల, పెన్షనర్ల ఐక్యత వర్ధిల్లాలని పిలుపివ్వడమైనది. ప్రధానకార్యదర్శి అడుగుల

శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలతో పాటు కార్మిక సంఘాల ఉద్యమాలకు , ప్రజాసంఘాలు తలపెట్టే ఉద్యమాలకు ప్రజలందరూ అండగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కందిమళ్ళ రవిబాబు, మద్దాల సురేష్,చక్రధర్, తటవర్తి సుబ్బారావు, నాంచారయ్య, సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరావు, భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం**

ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా యుటిఎఫ్ జిల్లా శాఖ కార్యాలయము నందు రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై యు.టి.యఫ్. జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది ఐక్యంగా ఉండి పోరాటాలు చేశారని ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో ఐక్యపోరాటాలు సాగించి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకి గుణపాఠం నేర్పాలని, హక్కుల పునరుద్ధరణ కోసం మేడే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజ నేయులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, కోశాధికారి చిన్నస్వామి సీనియర్ కార్యకర్తలు హరిబాబు గారు, శేషయ్య, టీవిఆర్ సుబ్బారావు మరియు ఇతర మండలాల నుంచి వచ్చినటువంటి కార్యకర్తలు పాల్గొన్నారు.

**నెల్లూరు**

మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నెల్లూరు యుటియఫ్ జిల్లా కార్యాలయం వద్ద యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్.చలపతి శర్మ, జిల్లా కోశాధికారి ఎ. మురళీధరరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, జిల్లా కార్యదర్శి కె.నాగిరెడ్డి, ఎస్.కె. ఖాజావలి, ఇన్ సురేంద్రబాబు, జి.దయాకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడప**

మే డే ను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో కడప యుటిఎఫ్ భవన్ నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా మాట్లాడుతూ దేశ ఆర్థిక పురోగాభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. కార్మికులు, కర్షకులు దేశానికి రెండు కళ్ళ లాంటి వారని,నిరంతరం వారు స్వేదం చిందిస్తూ దేశ ప్రగతికి పాటుపడుతున్నారని తెలిపారు.

జిల్లా ప్రధానకార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ దేశంలో పారిశ్రామిక విప్లవం వర్ధిల్లి, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణను ఆపి, శ్రామికుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేసినప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఏజాస్ అహ్మద్,సివి రమణ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు పోతురాజు చంద్రశేఖర్, గంగన్న,యడాల సురేష్,శివశంకర్, బత్తుల చంద్ర శేఖర్, అబ్దుల్‌గని, విశ్వనాథ్, శ్రీనివాస రెడ్డి,వెంకట కృష్ణ,శివ శంకర్ బాబు,హాస్టల్ వార్డెన్ రమణ,ఎపిజిబి బ్యాంకు మేనేజర్ నాగముని, ప్రధానోపాధ్యాయులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల**

**డోన్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం డోన్ డివిజన్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ పతాకాన్ని యుటిఎఫ్ సీనియర్ నాయకులు శంకరయ్య ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు కార్మిక, ఉద్యమ పోరాటాలను, త్యాగాలను స్మరించుకునేందుకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి మాట్లాడుతూ 1886 లో షికాగోలో కార్మికులకు ఎనిమిది గంటల పని విధానము కావాలని రెండు లక్షల మంది జరిపిన పోరాటం గుర్తుగా ప్రతి సంవత్సరము మే ఒకటే తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.ఎస్.బాబు, లతీఫ్, నరసింహారెడ్డి, బి.వై.సుబ్బారాయుడు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, ప్యాపిలి మండలం అధ్యక్షులు కృష్ణ నాయక్, బాల రంగారెడ్డి, రామాంజనేయులు, రమేష్ నాయుడు, రాజశేఖర్, సాలయ్య, నాగ లక్ష్మయ్య, రాజన్న, అంజనప్ప ఆంజనయ్య, సర్వజ్ఞ మూర్తి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కర్నూలు**

కర్నూలు జిల్లా కార్యాలయంలో మే డే సందర్భంగా రాష్ట్ర సహాధ్య క్షులు కె.సురేష్‌కుమార్ యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.సురేష్‌కుమార్ మే డే ప్రాముఖ్యత ను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజ్, జిల్లా పూర్వ గౌరవాధ్య క్షులు మారెప్ప, జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్, హనుమంతరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం**

**ఉరవకొండ :** మే డే సందర్భంగా యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ఉరవకొండ నందు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి యుటిఎఫ్ జండావిష్కరింపచేసారు.

ఈ సందర్భంగా రామప్ప చౌదరి మాట్లాడుతూ బానిస బతుకుల నుండి వెట్టిచాకిరి విధానాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాటం చేసి విధానాన్ని సాధించుకున్నటువంటి విధానాన్ని తెలియజేసారు.

ఈ మేడే కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంజీవ్ కుమార్, వజ్రకరూరు ప్రధానకార్యదర్శి జయరాములు, ఉరవకొండ ప్రధాన కార్యదర్శి ఉమాపతి, జిల్లా కౌన్సిలర్ బండయ్య, విడపనకల్లు అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి జిల్లా కౌన్సిలర్ మల్లికార్జున వజ్రకరూరు మండల గౌరవాధ్యక్షులు శ్రీనివాస గుప్తా ఉపాధ్యక్షులు మైలార్ లింగ కోశాధికారి వేణుగోపాల్ కార్యదర్శులు మోహన్ మధుబాబు జిల్లా కౌన్సిలర్ శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

ఉద్యమ వార్తలు

# జిల్లాల ప్రాతినిధ్యాలు

**శ్రీకాకుళం**

జిల్లాపరిషత్ యాజమాన్యం పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యా యులు, ఉపాధ్యాయేతర ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి కోరారు. నగరంలోని జిల్లాపరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సిఇఒ ఆర్.వెంకట్రామన్‌ను ఆయన ఛాంబరులో మే 17న కలిసి వినతిపత్రం అందజేశారు. 2019-20, 2020-21, 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఉద్యోగ, ఉపాధ్యా యుల భవిష్య నిధి ఖాతాల వివరాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న బూస్టర్ స్కీమ్ క్లయిమ్‌లను పరిష్కరించాలని కోరారు.

ఉద్యోగ విరమణ క్లయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఇటీవల ఎయిడెడ్ యాజమాన్యం నుంచి మండల పరిషత్, జిల్లా యాజమాన్యంలోకి మారిన ఉపాధ్యాయుల భవిష్యనిధి ఖాతా నంబర్ల మంజూరుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సిఇఒ హామీనిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రవికుమార్, జిల్లా కార్యదర్శి హెచ్.అన్నాజీరావు, రాష్ట్ర కౌన్సిలర్ పొందూరు అప్పారావు, ఎల్.కోదండరామయ్య, రెడ్డి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

**అనకాపల్లి**

నాడు నేడు పథకం ఫేజ్ - 2 పనుల్లో జాప్యం చేస్తున్నారనే నెపంతో 227 మంది హెచ్.ఎం.లకు అనకాపల్లి జిల్లా డి.ఇ.ఓ. షోకాజ్ నోటీసులు జారీ చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ మే 17న డి.ఇ.ఓ.కు యుటియఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ ఆధ్వర్యంలో యుటియఫ్ నాయకత్వం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నబ్బాయి మాట్లాడుతూ, మార్చి నెలలో నిధులు జమ చేసి, మే నెల రెండవ వారంలో పనులు పూర్తి కాలేదనే నెపంతో 227 మంది హెచ్ఎంలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. నిధులు జమ అయిన కాలం నుంచి నేటి వరకు ప్రభుత్వం ఉపాధ్యాయులను అనేక పనుల్లో నిమగ్నం చేసిందని ఆయన చెప్పారు. ఈ రెండు నెలల కాలంలో పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేషన్, స్పాట్ వాల్యుయేషన్, సార్వత్రిక ఎన్నికల శిక్షణలు మరియు ఎన్నికల విధులు మొదలగు పనులలో ఉపాధ్యాయులందరూ నిమగ్నమై ఉన్నారని తెలిపారు.

కాబట్టి డి.ఇ.ఓ. వెంటనే షోకాజ్ నోటీసులు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ పనులు పూర్తి చేయడానికి మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డి.ఇ.ఓ. మాట్లాడుతూ ఈ డిమాండ్‌ను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాజేష్, సీనియర్ నాయకులు చిట్టియ్య, బాబూరావు, మున్సిపల్ నాయకులు సతీష్, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం**

యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ పక్షాన డీఈఓతో రెగ్యులరైజేషన్ మరియు ప్రొబేషన్ డిక్లరేషన్ సంబంధించిన ప్రక్రియపై మాట్లాడడం జరిగింది. డీఈవో సానుకూలంగా స్పందిస్తూ కార్యాలయం విడుదల చేసినటువంటి యాంటీసీడెంట్ రిపోర్టు (పోలీస్ వెరిఫికేషన్) జాబితాలో పేరు ఉన్న వారు సంబంధిత ఎం.ఇ.ఓ/డి.వై.ఇ.ఓలకు రెగ్యులరైజేషన్ దరఖాస్తులు పెట్టుకోవాలని, దరఖాస్తు ప్రొఫార్మాలను మరియు ఎస్.ఆర్.లు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి మరియు ఉప విద్యాశాఖ అధికారులు మాత్రమే డీఈఓ కార్యాలయం కు చేర్చాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులకు మరియు ఉప విద్యాశాఖ అధికారులకు తగిన ఆదేశాలు ఇస్తామని తెలియజేసినారు. 2019 లో ప్రమోషన్ తీసుకున్న వారికి ప్రొబేషన్ డిక్లరేషన్ కు సంబంధించి తేదీని తర్వాత ప్రకటిస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి వీరాంజ నేయులు, సహాధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ ఖాయ్, సహాధ్యక్షురాలు జి ఉమా మహేశ్వరి, కోశాధికారి చిన్న స్వామి, గౌరవ అధ్యక్షులు ఎస్ రవి గార్లు ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి గారిని కలిసి పై సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**ఏపీజీఎల్ఐ :**

**ఏ.పి.జి.ఎల్.ఐ.** అసిస్టెంట్ డైరెక్టర్‌ను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు, జిల్లా సహాధ్యక్షులు అబ్దుల్ హై కలిసి ఏప్రిల్ 24న ఏపీ జి ఎల్ ఐ సమస్యల మీద మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ఏపీజిఎల్ఐ మిస్సింగ్ క్రెడిట్ గురించి ఆయా కాలాలలో మిస్సింగ్ అయిన ప్రీమియం సమస్య పరిష్కారం కావాలంటే ఏపీజి.ఎల్.ఐ అధికారులు ట్రెజరీల నుండి సంబంధితషెడ్యూల్స్ తెప్పించుకొని సరి చేయవలసిందిగా కోరారు. ఏ.పీ.జి.ఎల్.ఐ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సమస్య పట్ల సానుకూలంగా స్పందించారు.

ఏ.పీ.జి.ఎల్.ఐ నిధి పోర్టల్‌ను అధికారికంగా ఫంక్షన్‌లో రావడానికి ఇంకా పది రోజులు పడుతుందని తెలియజేసినారు. టెక్నికల్ గా వచ్చినటు వంటి సమస్యలన్నిటికీ త్వరలో నేపరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినారు. బాండ్ మెచ్యూరిటీ అయిన తర్వాత కూడా ప్రీమియం చెల్లించిన వారికి ఎక్సెస్ అమౌంట్ ఫైనల్ పేమెంట్ తో కలిపి చెల్లిస్తామని అన్నారు.

**తిరుపతి**

తిరుపతి యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది. యుడైస్ ప్లస్ లో ఉపాధ్యాయులకు వచ్చిన షోకాజ్ నోటీసులపై డిఈవో కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.

దానికి డి.ఇ.ఓ స్పందిస్తూ షోకాజ్ నోటీసు అందుకున్న ఉపా ధ్యాయులు వాస్తవ విషయాన్ని తెలియజేస్తూ ఆయా మండల ఎంఈఓ లకు సంజాయిషీ ఇవ్వాలని తెలిపారు. విదేశాలకు వెళ్లే వారి ఎన్.ఓ.సి.ల మీద డీఈఓ గారికి ప్రాతినిధ్యం చేస్తూ మే 13 ఎన్నికల తరువాత విదేశీ ప్రయాణాల కోసం ఇప్పటికే రిజర్వేషన్లు చేసుకున్న వారికి ఎన్.ఓ.సి. దరఖాస్తులు సి.ఎస్.ఇ.కి ఫార్వర్డ్ చేయాలని కోరడం జరిగింది. దానికి డీఈవో గారు సానుకూలంగా స్పందించారు.

ఏపిజిఎల్ఐకి సంబంధించి ఇంకా కొన్ని మండలాల్లో సంబంధిత రిపోర్టులు అందలేదని వాటిని అందేటట్లు చూడాలని కోరడం జరిగింది. పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించిన టి.ఎ, డీఏలను త్వరలో చెల్లిస్తామని డి.ఈ.ఓ తెలియజేశారు.

డీఈఓకి ప్రాతినిధ్యం చేసిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు కె.ఎస్.బి సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శులు సి. వెంకటకృష్ణ, ఓ విజయకుమార్, బి.ఎన్. కండ్రిగ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ ఉన్నారు.

**చిత్తూరు**

జెడ్.పి. ఖాతా దారులకు గత 3ఏళ్లు వడ్డీ జమ చేయాలని యూటీఎఫ్ చిత్తూరు జిల్లా శాఖ జిల్లా పరిషత్ సీఈవోకు విన్నవిం చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల జెడ్పీ పిఎఫ్ ప్రొవిడెంట్ ఫండ్ కు సంబంధించి 2019-2020 నుంచి నేటి వరకు ఎవరి ఖాతాలో ఎంత సొమ్ము ఉన్నది ఏ ఏ సంవత్సరంలో వడ్డీని జమ చేశారనే వివరాలు లేవని, వెబ్ సైట్ పనిచేయడం లేదని ప్రాతినిధ్యం చేసారు.

సీఈఓ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమగ్ర వివరాలను తెప్పించుటకు గూగుల్ ఫార్మ్ ద్వారా సమాచారం డిడిఓల నుంచి తెప్పించడానికి తగిన ఏర్పాట్లు చేశామన్నారు. త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఏపిజిఎస్ఐ కార్యాలయంలో ఉన్న సమస్యలను ప్రాతినిధ్యం చేయడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఈఓను కలిసి పదవ తరగతి మూల్యాంకన సొమ్మును ఉపాధ్యాయులకు మంజూరు చేయాలని కోరడం జరిగింది. డి.ఇ.ఓ. కార్యాలయంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్.మణి గండన్, కార్యదర్శులు డి.ఏకాంబరం, ఎం.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

**ఏపీజీఎల్ఐ :**

చిత్తూరు జిల్లా పరిధి లో ఏపీజీఎల్ఐ చందాదారులుగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎదురవుచున్న వివిధ సమస్యలపై యుటిఎఫ్ చిత్తూరు జిల్లా శాఖ పక్షాన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భీమా ఉమ్మడి చిత్తూరు జిల్లా సంచాలకులకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

నూతనంగా నిధి పోర్టల్ ద్వారా ఏపీజీఎల్ఐ సేవలను అందుబాటు లోకి తీసుకొచ్చిన నేపథ్యంలో ఎక్కువ మంది చందాదారులకు మిస్సింగ్ క్రెడిట్స్ ఉన్నట్లు చూపుచున్నది. వాటిని కార్యాలయ పరిధిలోనే రెక్టిఫై చేయాలని కోరడం జరిగింది.

భీమా పెంపుదల కోరుతూ నమోదు చేసుకున్న వారికి గత సంవత్సర కాలంగా బాండ్లు అందుబాటులోకి రాలేని పరిస్థితి ఉన్నది. సత్వరమే సేవలను మెరుగుపరచాలని కోరడం జరిగింది.

ఏపీజీఎల్ఐ సంచాలకులు సానుకూలంగా స్పందిస్తూ ఆన్ లైన్ ద్వారా రుణాల మంజూరు మరియు ఫైనల్ పేమెంట్స్ కొరకు దరఖాస్తు చేయు సౌకర్యం త్వరలోనే డి.డి.ఓలకు లాగిన్ సౌకర్యం ఇస్తామని తెలిపారు.

ఈ ప్రాతినిధ్యంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ మణిగండన్, జిల్లా గౌరవాధ్యక్షులు పి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కె ప్రసన్నకుమార్,రాష్ట్ర కౌన్సిలర్ ఎస్పీ బాషా జిల్లా కార్యదర్శులు కె.రెడ్డప్ప నాయుడు, కె.గణేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

**కడప**

సమగ్ర శిక్ష పథకం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు జరిగిన శిక్షణా తరగతులకు సంబంధించి బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మే 21న సమగ్ర శిక్ష పథక జిల్లా సంచాలకులు వారిని కోరారు.

గత ఏడాది ఆగస్టు సెప్టెంబర్ నెలలో మదనపల్లి కేంద్రంగా 10 విడతలుగా ఒక్కో బ్యాచ్‌కు ఆరు రోజులపాటు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు అందరికీ లీడర్షిప్ మేనేజ్మెంట్‌పై శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని, ఆ శిక్షణా తరగతులకు హాజరైన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రవాణా భత్యం నేటికీ చెల్లించలేదని తెలిపారు. నవంబర్‌లో గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఉపాధ్యాయులకు మరియు అంగన్వాడీ కార్యకర్తలకు జరిగిన శిక్షణా తరగతులకు సంబంధించిన బకాయిలు కూడా చెల్లించలేదని వాటిని తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సిఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు ఉద్యోగులందరికీ గత మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, చాలీచాలని జీతాలు పొందుతు న్నప్పటికీ, వాటిని కూడా సకాలంలో చెల్లించకపోవడం వలన ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వెంటనే జీతాలు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సంచాలకులు వారు స్పందిస్తూ సమగ్ర శిక్ష పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ జీతాలు ఒకటి రెండు రోజుల్లో వారి ఖాతాల్లో జీతాలు జమవుతాయని తెలిపారు. అలాగే శిక్షణా తరగతులకు సంబంధించిన బకాయిల విషయం రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, చంద్ర ఓబుల్ రెడ్డి, మస్తాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

**డిఏ బకాయిల బిల్లుల**

పిఆర్సికి ముందు చెల్లించాల్సిన డిఏ బకాయిల బిల్లుల చెల్లింపునకు అవకాశం కల్పించాలని కడప జిల్లా ఖజాన శాఖ ఉప సంచాలకులు వారిని మే 24న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు.

కడప మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంబంధించిన జూలై2018 నుండి జూన్ 2021 వరకు 60 నెలలకు సంబంధించిన పది విడతల డిఏ అరియర్స్ బిల్లులు అనేక మార్లు ఖజానా శాఖకు సమర్పించినప్పటికీ వాటిని ఆమోదించకపోవడం వల్ల ప్రస్తుతం తిరిగి బిల్లుల సమర్పించుటకు అవకాశం లేకుండా పోయిందని, డిఏ అరియర్స్‌కు సంబంధించిన టైల్స్ డిడిఓ లాగిన్‌లో ఓపెన్ చేయవలసింది గా కోరారు.

ఖజానా శాఖ ఉపసంచాలకులు వారు స్పందిస్తూ సమస్యను రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా బిల్లులు సమర్పించుటకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి సివి రమణ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు బత్తుల చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

# దాచూరి వర్ధంతి సభలు

**శ్రీకాకుళం**

శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి గారి ఎనిమిదవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.



రామిరెడ్డి గారు నిరాడంబరుడు, దార్శనికుడు, ఉపాధ్యాయుల పక్షపాతిగా 1982లో రీ గ్రూపు స్కేల్ సాధనలో ముఖ్య పాత్ర పోషించారని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి తెలియజేశారు. లండ బాబూరావు అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమంలో లెజెండరీ లీడర్ పూర్వ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ రామిరెడ్డి గారు నిత్యము ఉపాధ్యాయుల సమస్యలపైనే పోరాటం చేసే వారిని అన్నారు. జె వి వి రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ రామిరెడ్డి గారితో ఉద్యమ సహచర్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి.రవికుమార్ జిల్లా కార్యదర్శులు గొంటి సురేష్, పి సూర్యప్రకాష్, లతోపాటు కే సురేష్, టి ఎర్రమ్మ, కే వెంకట్రావు, విశ్వనాథం, వైకుంఠరావు, తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ**




యూటీఎఫ్ కాకినాడ కార్యాలయంలో యూటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు కె.వి.వి.నగేష్ గారి అధ్యక్షతన యూటీఎఫ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూటీఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర వర్మ మాట్లాడుతూ డి రామిరెడ్డి గారు తన జీవితాన్ని ఉపాధ్యాయుల కోసం, సమాజం కోసం త్యాగం చేశారని, ఆయన త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని యూటీఎఫ్ కార్యకర్తలు అందరూ యూటీఎఫ్ సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు కె.వి.వి.నగేష్, జిల్లా ప్రదాన కార్యదర్శి టి రవి చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి టి అన్నారాము, బీ నాగమణి, ఐ ప్రసాదరావు, ఎన్ గోవిందరాజులు, ఎం.ఎస్. సి మూర్తి, గిరిధర్ గోపాలరావు, సీ హెచ్ సూరిబాబు, వి మహేష్, జయప్రకాష్, సాపే శ్రీనివాస్, పి రాజబాబు, వి చంద్రశేఖర్, అనిశెట్టి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం**




అమరజీవి దాచూరి రామిరెడ్డి ఎనిమిదవ వర్ధంతి బెస్తవారి పేటలోని శ్రీ కాశీ చంద్రమౌళీశ్వరి స్వామి కళ్యాణ మండపంలో మే 8న జరిగింది.

వర్ధంతి సభకు జిల్లా అధ్యక్షులు ఓవి వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా అమరజీవి దాచూరి రామిరెడ్డి గారి చిత్రపటానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, పి.బాబురెడ్డి, జిల్లా యుటిఎఫ్ నాయకత్వము పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించినారు.

యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి బాబు రెడ్డి స్మారక ఉపన్యాసం చేస్తూ రామిరెడ్డి భౌతికంగా మన మధ్యలో లేకపోయినా ఆయన యొక్క త్యాగం, పోరాట స్ఫూర్తితో పని చేయాలన్నారు. ఉపాధ్యాయుల యొక్క ఆత్మ గౌరవాన్ని నిలపడంలో రామిరెడ్డి ఎనలేని కృషి చేసారు. ఆయన నిరంతర అధ్యయనశీలి అని అన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ ఉపాధ్యాయ ఉద్యమం సవాళ్లు అనే అంశం మీద మాట్లాడుతూ చెన్నుపాటి ఆశయాల వారసులుగా రామిరెడ్డి, అప్పారి వెంకటస్వామి గార్లు యూటీఎఫ్ ఉద్యమాన్ని నిర్మించారన్నారు. నిర్బంధాలను, అణచివేతను తీవ్రంగా ఉన్న రోజులలో ఉపాధ్యాయ సంఘాలకు స్వాతంత్రం లేదని, ఉపాధ్యాయులలో జీవిత భద్రత లేదని, వేతనాలు అతి తక్కువ ఉండేదని, నేడు ఉపాధ్యాయ గౌరవప్రదమైన స్థానంలో ఉన్నామంటే వారి యొక్క త్యాగాలే కారణమన్నారు.

రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి గారు ప్రకాశం యుటిఎఫ్ ఉద్యమ అని బలమైన పునాదులతో ఏర్పాటు చేసినారు వారి ఆశయాలు సాధనే మన ప్రధాన కర్తవ్యం అన్నారు.

యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు మన ఎదుర్కొనే సమస్యల మూలాలను అర్థం చేసుకోవాలన్నారు రాజకీయ చైతన్యం పెంపొందించుకోవాలని నిరంతరం, అధ్యయనాన్ని పెంచాలని ఉపాధ్యాయులను కోరినారు.

ఈ సభలో జిల్లా ప్రధానకార్యదర్శి డి.వీరాంజనేయులు, గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి చిన్న స్వామి, కార్యదర్శి ఐ.వి. రామిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పి రాజేష్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల



**డోన్ :** దాచూరి రామిరెడ్డి ఉపాధ్యాయ ఉద్యమమే ఊపిరిగా బ్రతికిన వ్యక్తి అని,ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించడానికి తన వ్యక్తిగత జీవితాన్ని, తన ఉపాధ్యాయ వృత్తిని తృణప్రాయంగా వదిలేసిన మహోన్నత నాయకుడు అని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి పురస్కరించుకుని యుటిఎఫ్ డోన్ ప్రాంతీయ కార్యాలయం లో ముందుగా రామిరెడ్డి గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.

జాతీయ స్థాయిలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా రామిరెడ్డి సారథ్యంలో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రామిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి,జిల్లా కార్యదర్శి సుబ్బారాయుడు, నరసింహారెడ్డి, ఎన్ ఎస్ బాబు,లక్ష్మయ్య, రామ్మూర్తి, కృష్ణా నాయక్, గోపాల్, లతీఫ్, సంజీవరెడ్డి, రమేష్ నాయుడు, సాలయ్య, సంజీవ రాయుడు, సుంకన్న, మురళి, ప్రసాద్, బాల రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ పథకం నగదు అందజేత



ఇటీవల మరణించిన యుటియఫ్ ఒంగోలు నగర శాఖ సభ్యులు జి. మల్లిఖార్జునుడు కుటుంబ సభ్యులకు ప్రకాశం జిల్లా కుటుంబ సంక్షేమ పథకం నుంచి రూ.1,50,000 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎం. బాలరాజు, నగర శాఖ అధ్యక్షులు డి.జ్యోత్స్న, ప్రధానకార్యదర్శి సిహెచ్.లక్ష్మీ నారాయణ, సహా అధ్యక్షులు ఎస్. భాస్కర్, సహా అధ్యక్షురాలు ఎ. సుధారాణి, సభ్యులు బి. లక్ష్మీ ప్రసన్న, కె.వి.ఎస్. ప్రసాద్, బి. విశ్వనాథ్, ఎన్. ఏడుకొండలు, జి. శ్రీనివాసు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.రమేష్, కె.కటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్య మాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏవి అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా:** **"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్ :ikyopadhyaya1975@gmail.comకి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**


## ఐక్యఉపాధ్యాయ

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |

# ప్రభుత్వ ఉత్తర్వులు

### ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఎస్‌జిటి ఉపాధ్యాయుల SPP-I స్కేలు మంజూరు క్లారిఫికేషన్ ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION DEPARTMENT**

| From | To |
|---|---|
| S. Suresh Kumar, I.A.S., | The Director of Treasuries of |
| Commissioner, | Accounts, |
| School Education | Nidhi bhavan, A.P., |
| Andhra Pradesh, | Mangalagiri. |
| Mangalagiri. | |

**Lr.Rc.No.ESE02-13/47/2024-EST 3-CSE Dt.21.02.2024**

**Sub:** School Education Est.III Clarification regarding sanction of SPP- I/SPP-IA to the SGTs who were promoted as LFLHM Teachers - Regarding.

**Ref:** 1. Lr.No. FIN02-18069/9/2023-H SEC-DTA, dated: 13.10.2023 of the DTA, AP.
2. Lr.No. 16/2024, dated: 02.02.2024 of the AP UTF.

***

In response to the letter in the reference 1st cited, I wish to inform the following information for sanction of Automatic Advancement Scheme 10 SGTS and LFL HMs.

5) Whether the post of LFL HM is a promotion post for SGT or not? If yes. wilat are the pre-requisites/ eligibility criteria for such SGTS.

**Reply:** LFL HM is a promotion post for SGT, the qualification for the post of Head Master of Primary School (LFL) is "Must possess the qualification of at least Intermediate Examination conducted by the Board of Intermediate Examination of A.P. or its equivalent. Must possess Diploma in Education issued by the Director of Government Examinations, A.P. or its equivalent." as per G.O.Ms. No.11 & 12, Dated: 23-01-2009

An SGT with Inter+D.Ed can be promoted to the post of LFL HM?

**Reply:** Yes

What are the Pre-requisites for awarding SPP-1/SPP-IA to the SGTs with Inter+D.Ed. I.e., whether they have to acquire Degree+B.Ed or any passing of departmental tests/PAT are prescribed?

**Reply** Pre-requisites for awarding SPP-1/SPP-IA to the SGTs is Inter+D.Ed arso and there is no departmental tests/PAT prescribed.

End As above Yours faithfully

**Muvva Ramalingam**
For Commissioner of School Education

***

### సాధారణ ఎన్నికలు, 2024 రెమ్యునరేషన్ ఉత్తర్వులు

**OFFICE OF THE CHrEF ELECTORAL OFFTCER, ANDHRA PRADESH**
**<u>Building No.S, A.P. Secretariat, Velagapudi, Amaravati - 5.22 238.</u>**
**GENERAL ADMINISTARTION (Elections.C) DEPARTMENT**

**Memo No.3476 / Elecs.C / 2023 Dated.27 .O4.2024**

**Sub:-** ELECTIONS - General Elections to the House of People & A.P. Legislative Assembly, 2024 - Payment of Remuneration and TA/DA to personnel deployed for election related duties - Instructions - communicated - Reg.

**Ref:** 1. From ECI, New Delhi, No.464IrNSTi EPS/ 2023IRemuneration & TA/DA, Dt.06.06.2023.
2. From ECI, New Delhi, No.464 IINST/ EPS I 2023 IRemuneration & TA/DA. Dt. 17.1r.2023.

***

In the references cited, th. Election Commission of India has issued instructions on Payment of Remuneration and TA/DA to personnel deployed for election related duties.

2. Copies of the references cited are herewith communicated to all the Collectors & District Election Officers of Ahrlhra Pradesh and they are requested to follow the instructions of ECI for making the Payment of Remuneration and TA/DA to personnel deployed for election related duties in connection with General Elections to the House of People & A.P. Legislative Assembly 2024.

**MUKESH KUMAR MEENA**
CHIEF ELECTORAL OFFICER &
E.O. PRINCI L SECRETARY TO GOVERNMENT

***

### రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్‌లో 6% జిపిఎఫ్ మినహాయింపు వెరిఫై చేయవలసిందిగా ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**TREASURIES AND ACCOUNTS DEPARTMENT**
**Cir.Memo.No.FIN02-15069/12/2024-E SEC-DTA dt: 22/05/2024**

**Sub:** P.S - T&A Dept- GPF deduction at the prescribed percentage of 6% of basic pay from the regular employees - Request for verifcation - reg.

**Ref:** 1. A.P. General Provident Fund Rules,1935.
2. G.O.Ms.No.122, Fin (HR.III-Pension,GPF) Dept., dt:16.11.2023.
3. Lr.No.PAG/GPF/FEDP/2022-23/CFMS, dt.30.05.2022, of the AG, AP, Vijayawada.

*****

Attention of all the DT&AOs in the state is invited to subject and references cited.

As per the AP GPF 1935 rules and as per the orders of the Government vide reference 2nd cited, the minimum subscription of GPF of an employee shall not be less than

6% of the basic pay for regular employees. The AG's ofce also has requested the APCFSS to maintain the minimum subscription of 6 % of basic pay.

Further, it has been observed by the undersigned that the GPF subscriptions are not being deducted from some of the employees or a lesser amount(below 6%) is being deducted from the few.

Hence, all the DT&AOs are requested to instruct their STOs to verify whether the minimum subscription of 6% of basic pay is being deducted from the regular GPF employees (excluding Class IV, ZPPF, Municipal employees, PTD), while admitting the salary bills.

They are also instructed to **certify that the above percentage of GPF deduction is being watched in respect of the regular employees covered under GPF.** If not, specifc reasons may be obtained, as to why, the subscription amount is not being deducted or a lesser amount is deducted from the respective employee. The DTAOs are requested to instruct their STOs not to honour salary bills of regular government employees who falls under G.P.F , without G.P.F subscriptions.

The information shall reach this ofce by 31.05.2024.

**N.Mohana Rao**

Director of Treasuries & Accounts, A.P., Mangalagiri

*****

## ఎస్‌జిటి / ఎల్‌ఎఫ్‌ఎల్ ఉపాధ్యాయుల SPP-I స్కేలు అమలు గురించి ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**DIRECTORATE OF TREASURIES AND ACCOUNTS**
**Memo. No. FINO2-18069/9/2023-H SEC-DTA**
**Dt.06/05/2024**

**Sub:** PS-T&A Department - Automatic Advancement Scheme- Sanction of SPP-1 to LFL Teachers/SGTs - Reg

**Ref:** 1. G.O.Ms.No.11, School Education (Ser.II) Deptt, Dated 23-01-2009.
2. G.O.Ms.No.12, School Education (Ser.II) Deptt, Dated 23-01-2009.
3. Letter Roc. No: A1/006/2023 dated -08-2023 of the DTAO, Chittoor.
4. Lr.No. 70/2023 dated 26-09-2023 of the APUTF.
5. This office letter even no dated 13-10-2023.
6. Lr.Rc.No.ESE02-13/47/2024-EST 3-CSE dated 21-02-2024 of the Commissioner of School Education, AP, Mangalagiri.

***

In response to the letter 3rd cited, the DTAO, Chittoor is informed that the Commissioner of School Education, vide letter 6th cited, has issued clarification regarding the awarding of SPP-1, a copy of which is herewith enclosed. He is instructed to act accordingly.

This is for information.

**N. Mohana Rao**

Director of Treasuries and Accounts

*****

## ఆర్‌జెడి కడప కార్యాలయ చిరునామ మార్పు ఉత్తర్వు

**PROCEEDINGS OF THE REGIONAL JOINT DIRECTOR OF SCHOOL EDUCATION:: KADAPA Present Present: SRI Y. Raghava Reddy, B.A., Ed. (NCERT), M.A., M.Ed., Rc. No. 2037/A1/2021 Dated: 25-05-2024**

**Sub:** School Education Shifting of O/o the Regional Joint Director of School Education, Kadapa Shifted from Pragathi Bhavan, 2nd Floor, Near Koti Reddy Circle, Kadapa to Opp: O/o the Additional Project Coordinator, Samagra Shiksha, Kadapa, Beside Vurimi Savitramma Hospital, Ward Sachivalayam Compound, N.G.O Colony, Kadapa, YSR District.-516002 Information- Regarding.

**Ref:** 1. This Office Rc. No. 2037/A1/2021, dated 08-03-2022 addressed to the Commissioner of School Education, AP, Amaravathi.
2. This Office Rc. No. 2037/A1/2022, dated 22-08-2023 addressed to the Collector and District Magistrate, YSR District, Kadapa.
3. This Office Rc. No. 2037/A1/2021, dated 26-03-2024 addressed to the Commissioner of School Education, AP, Amaravathi.

*****

All the District Educational Officers, Deputy Educational Officers, Additional Project Coordinator, Samagra Shiksha, Principals of DIET Colleges, Mandal Educational Officers, Headmasters of Govt. / ZP Schools, Principals of APMS, KGBV and Correspondents of Private Aided and Unaided schools are hereby informed that, the O/o the Regional Joint Director of School Education, Kadapa is shifted from Pragathi Bhavan, 2nd Floor, Near Koti Reddy Circle, Kadapa to Opp: O/o the Additional Project Coordinator, Samagra Shiksha, Kadapa, Beside Vurimi Savitramma Hospital, Ward Sachivalayam Compound, N.G.O Colony, Kadapa, YSR District.-516002 due to dilapilated condition of the old building.

Therefore, all the officers are requested to make future correspondences to the following address as the O/o the Regional Joint Director of School Education, Kadapa will start functioning from 27-05-2024 (Monday) from the new location:

O/o the Regional Joint Director of School Education, Kadapa,
Opp: O/o the Additional Project Coordinator,
Samagra Shiksha, Kadapa,
Beside Vurimi Savitramma Hospital,
Ward Sachivalayam Compound,
N.G.O Colony, Kadapa, YSR District.-516002

**Y. Raghava Reddy,**

Regional Joint Director of School Education

*****

# మే డే పతాకావిష్కరణలు


మన్యం


కాకినాడ


కోనసీమ


తూర్పుగోదావరి


ఏలూరు


గుంటూరు


ప్రకాశం


నెల్లూరు


చిత్తూరు


కడప


కర్నూలు


అనంతపురం


రాష్ట్ర కార్యాలయం


కృష్ణా


బాపట్ల

RNI : APMUL/2019/80460 VOL - 5 ISSUE - 06 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 27/05/2024 Date of Posting : 1,2 /06/2024 Lic.No.D/VJ/159/2024-26

# సభలు - సమావేశాలు - శిక్షణా తరగతులు



విశాఖ



బాపట్ల




నెల్లూరు




తిరుపతి




ఏలూరు



గుంటూరు




కోనసీమ



మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమావేశం




విజయనగరం




కృష్ణా



ఎన్.టి.ఆర్.




కర్నూలు

TO